# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త
సోమవారం 05, జూన్ 2023 16 పేజీలు




16లో...

## ఒడిషా రైలు దుర్ఘటనపై మోడీ సర్కార్ బాధ్యత తీసుకోవాలి

-రైలు ప్రమాదానికి మోడీదే నైతిక బాధ్యత

-తమ్మినేని, పోతినేని

## మహిళలకు అండగా భరోసా సెంటర్

-పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ 16లో



# ప్రజల భద్రతే.. లక్ష్యం

-కేసీఆర్ చేపట్టిన అనేక సంస్కరణల వల్లే శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి

-నేడు దేశంలోనే తెలంగాణ అత్యంత భద్రత గల రాష్ట్రం

-ఖమ్మంను కమిషనరేట్‌గా చేసుకోవడం వల్ల జిల్లాలో పౌరుల భద్రత మరింత పెరిగింది

-తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో సురక్ష దినోత్సవం సందర్భంగా ర్యాలీలో మాట్లాడిన మంత్రి పువ్వాడ



వివరాలు 2 లో..

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, ప్రజల భద్రతే ప్రధాన కర్తవ్యంగా పోలీస్ వ్యవస్థ నిర్విరామంగా పని చేస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ, జిల్లా పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ ఆధ్వర్యంలో చేపట్టిన సురక్ష దినోత్సవం కార్యక్రమాల్లో



జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో

# భారీ ర్యాలీ

- పాల్గొన్న విప్ రేగా, ఎమ్మెల్యే వనమా, కలెక్టర్, ఎస్పీలు

- 350 వాహనాలతో ర్యాలీ

16వ పేజీలో...










2వ పేజీలో...

## అస్తమించిన విప్లవ కెరటం..!

-సీపీఐ(మావోయిస్టు) సెంట్రల్ కమిటీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆనంద్ గుండెపోటుతో మృతి

-ఆనంద్ సంస్మరణ సభలు నిర్వహించాలని కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పిలుపు



2వ పేజీలో...

ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఘాతుకం

## ఖమ్మంలో వైద్య విద్యార్థిని ఆత్మహత్య


సత్యదేవ మెడికల్ & జనరల్ స్టోర్స్

టిడిపి సెంటర్, మణుగూరు

సెల్ : 8184818486



అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 27వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



వార్త దినపత్రిక 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గత 25 ఏళ్లుగా అక్షరపోరాటం చేస్తూ 26వ వసంతంలోకి అడుగిడుతున్న తెలుగు జాతీయ దిన పత్రిక వార్తకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

KLR RURAL ITI

భారత ప్రభుత్వంచే గుర్తించబడినది

వేపలగడ్డ, సుజాతనగర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సెల్ : 9963526259, 9494678787


## అంతా 'ఓపెన్' గానే..

- ఓపెన్ డిగ్రీ కేంద్రంలో యథేచ్ఛగా చూచిరాత

- ఇన్విజిలేటర్లకు బదులు విద్యార్థులే పరీక్ష నిర్వహణ

- ఏం చేసినా అడిగే నాధుడే లేడు

## ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

నుండి చేపట్టిన పోలీసుల వాహనల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు జెండా ఊపి ప్రారంభించారు. ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ గ్రౌండ్స్ నుండి ప్రారంభమై ఇల్లందు సర్కిల్, ఐటి హబ్, జిల్లా కోర్టు, ఇందిరా నగర్ సర్కిల్, మీదుగా చెన్నై షాపింగ్ మాల్, జెడ్పి సెంటర్, జమ్మి బండ, తుమ్మల గడ్డ, చర్చ్ కాంపౌండ్, శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ పోలీస్ కకమాండ్ కంట్రోల్, బోస్ బొమ్మ సెంటర్, కల్వోడ్డు, జూబ్లీ క్లబ్, మయూరి సెంటర్ మీదగా పాత బస్‌స్టాండ్ వరకు భారీ పోలీస్ వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభా, నేరాలు, సైబర్ క్రైమ్ వంటి సాంకేతికతో ముడిపడి ఉన్న నేరాల వంటి సవాళ్ళను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం సర్వసన్నద్ధమై ఉందన్నారు. మహిళల భద్రత విషయంలోనూ హోం శాఖ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తున్నదని, అందుకు తగు ప్రణాళికలు చేసి విజయవంతంగా అమలు చేస్తున్నదన్నారు. ఖమ్మం జిల్లాలో పోలీస్ పని తీరు అద్భుతంగా ఉందని, వారి సేవలను మంత్రి కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ పటిష్ట నిర్ణయాల వల్ల అరాచక శక్తులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపడం జరిగిందన్నారు. తెలంగాణా పోలీస్ శాఖ మంత్రి భద్రతల నిర్వహణలో అద్భుతంగా పని చేస్తోందని, దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు. ఖమ్మంను కమిషనరేట్‌గా చేసుకుని ప్రజల భద్రతతో పాటు శాంతి భద్రతలో అద్భుతంగా పని చేస్తుందన్నారు. కమిషనరేట్ ఏర్పాటు వల్లే నేరాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అవసరమైన అన్ని రకాల తోడ్పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తామని తెలిపారు. నేడు దేశంలోనే తెలంగాణ అత్యంత భద్రత గల రాష్ట్రమని, రాష్ట్ర రాజధానిలో పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తెలంగాణకు మరేఒ మణిహారం అని, ప్రపంచ స్థాయి ప్రముఖ అద్భుత కట్టడాల్లో ఇది ఒకటిగా నిలిచిపోతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వములో రాష్ట్రంలో పోలీస్ శాఖలో అనేక సంస్కరణలు చేపట్టడం వల్లే నేడు రాష్ట్ర భద్రత అధ్భుతంగా ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. మహిళ రక్షణకు షీ టిమ్ ఏర్పాటుతో పాటు శాంత్రిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, స్నేహపూర్వక విధానాలను ప్రజలకు అందుతున్నాయని అన్నారు. జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ మంజూరు అయిందని తద్వారా సైబర్ నేరాలు వేగవంతంగా కట్టడి చేసేందుకు జిల్లావ్యాప్తంగా 8477 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టెక్నాలజీ పరంగా ముందుకు సాగుతుందని అన్నారు.

షీటీం ద్వారా మహిళలపై జరుగుతున్న వేధింపులు నియంత్రించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రామోజీ రమేష్, పీవీ గణేష్, సీఐలు స్వామి, శ్రీధర్, సత్యనారాయణ, అంజలి, శ్రీనివాస్, అశోక్, చిట్టిబాబు, ఎంటీఓ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్ఐ రవి, ఆర్ఐ తిరుపతి, సింహాచలం, సాంబశివరావు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అస్తమించిన విప్లవ కెరటం..!

**చర్ల, ప్రభాతవార్త :**

కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) సెంట్రల్ కమిటీ, పొలిట్ బ్యూరో సీనియర్ సభ్యుడు కామ్రేడ్ ఆనంద్ అలియాస్ కటకం సుదర్శన్ మే 31,2023న మధ్యాహ్నం 12.20 గంటలకు దండకారణ్యంలోని గెరిల్లా మండలంలో తీవ్ర అనారోగ్యం, క్రానిక్ బ్రాంకైటిస్, దయాబెటిస్, మరిన్ని కారణలతో తుదిశ్వాస విడిచారని ఆ పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరిట ఆదివారం పత్రికలకు విడుదలైన లేఖలో పేర్కొన్నారు. రక్తపోటు సమస్యలతో బాధపడుతునూ చివరిగా అతను గుండె ఆగిపోవడం వల్ల బలిదానం చేశాడని, వందలాది మంది పార్టీ జనముక్తి గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) కార్యకర్తలు, నాయకులు, కమాండర్‌లు, ఆయన సంస్మరణ సభకు హాజరై విప్లవాత్మక లాంఛనాలతో అంత్యక్రియలు చేశారని తెలిపారు. ఆయన బలిదానం పట్ల సీపీఐ(మావోయిస్టు) కేంద్ర కమిటీ తీవ్ర విచారం వ్యక్తం చేసిందని, వారికి విప్లవ జోహార్లు అర్పించారు. అతని జీవిత భాగస్వామి, అతని కుటుంబసభ్యులు, స్నేహితులకు సానుభూతి తెలియజేశారు. భారత విప్లవంలో ఆయన చేసిన కృషిని స్మరించుకోవడానికి జూన్ 5 నుండి ఆగష్టు 3 వరకు దేశవ్యాప్తంగా గ్రామాలు, నగరాలు, మెట్రోలు, పాఠశాల–కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక మరియు సేవా రంగాలలో సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. దేశప్రజలపై వారి బలిదానం మరింత ఉన్నతమైనదని, కామ్రేడ్ ఆనంద్ 69 సంవత్సరాల క్రితం బెల్లంపల్లి పట్టణంలోని ఒక కూలీ కుటుంబంలో జన్మించి గొప్ప నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాటాలు స్ఫూర్తితో 1974లో మైనింగ్ డిప్లమా విద్యార్థిగా విప్లవ పోరాటంలో అడుగుపెట్టారని 1974లో రాడికల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాడని, 1980లో అదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యుడిగా దండకారణ్య ప్రాంతాలలో విప్లవ పోరాటాన్ని విస్తృతం చేసేందుకు పార్టీ చేసిన కృషిలో పాల్గొన్నారని, ఇందులో భాగంగా జిల్లా గిరిజన రైతులు విప్లవోద్యమంలో ఉద్యమించారని ఆ తరువాత జిల్లా కమిటీ కార్యదర్శిగా ఉద్యమించారని పేర్కొన్నారు.

1995లో ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా బాధతలు చేపట్టారని అదే సంవత్సరంలో ఆల్ ఇండియా స్పెషల్ సెషన్ (ఏఐఎస్‌సీ) కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైంది. 2001లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (పీపుల్స్ వారు) 9వ కాంగ్రెస్‌లో ఒకసారి కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికై పోలిట్ బ్యూరో సభ్యులుగా ఉన్నారని,

ఈ తరువాత సెంట్రల్ రీజినల్ బ్యూరో కార్యదర్శి బాధ్యతలు స్వీకరించారని అన్నారు. ఈ విప్లవోద్యమంలో దీర్ఘకాలంలో ఆయన ఎన్నో ముఖ్యమైన బాధ్యతలు స్వీకరించి వాటిని సమర్ధతతో నిర్వహించారని అన్నారు.

## అంతా 'ఓపెన్' గానే..

**- ఓపెన్ డిగ్రీ కేంద్రంలో యథేచ్ఛగా చూచిరాత**

**- ఇన్విజిలేటర్లకు బదులు విద్యార్థులే పరీక్ష నిర్వహణ**

**- ఏం చేసినా అడిగే నాధుడే లేడు**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 4 - ప్రభాతవార్త:**

"ఉన్నత చదువులు చదువుకోవాలని ఆశ ఉన్నా కుటుంబ అవసరాలు... ఉద్యోగ విధి నిర్వహణలు... ఇతరత్రా కారణాల వల్ల చదువులకు దూరమైన వారు... లేదా తమ కొలువుల్లో మంచి పదోన్నతి కోసం చాలా వరకు దూరవిద్యా విధానంలో చదువుకుంటున్నారు..." ఓపెన్ డిగ్రీ చేసుకునేందుకు కేవలం ఆదివారం నాడే తరగతులు ఉంటాయి. అలా ఓపెన్ డిగ్రీలో చేరిన వారు ఎంతోకొంత డబ్బులు చెల్లిస్తే పరీక్షల సమయంలో వారికి చిట్టీలు అందిస్తూ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేందుకు సహకరిస్తారని జగమెరిగిన సత్యం. కొత్తగూడెంలోని రామచంద్ర డిగ్రీ కాలేజీ పరీక్షా కేంద్రంలో గత వారం రోజులుగా జరుగుతున్న ఓపెన్ డిగ్రీ పరీక్షలో అంతా చూచిరాతలే జరుగుతున్నాయి. ఇన్విజిలేటర్లు బయట ఉంటే... విద్యార్థులు లోపల ఉండి పరీక్ష నిర్వహిస్తున్నారు. అవసరమైన చిట్టీలు రాసుకున్న తర్వాత పక్కనే ఉన్న కిటికీల్లోంచి బయట పడేస్తున్నారు. అంతా నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. ఇన్విజిలేటర్లు కేంద్రం మొత్తం కలియదిరుగుతున్నారు. దీన్నిబట్టి పరీక్షలు ఎంత పకడ్బందీగా నిర్వహిస్తున్నారో అనుకుంటే పొరపడినట్లే. ఏర్పాట్లు, పర్యవేక్షణ పైకి పకడ్బందీగా కనిపించినా, కొందరు అభ్యాసకులు మాత్రం మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అయినా చూసీచూడనట్లు వదిలేయడం పర్యవేక్షకుల వంతవుతోంది. పుసనతకాల్లోని పేజీలకు బదులు, కాస్త పద్ధతి మార్చి నకళ్లను మాత్రమే అభ్యర్థులు తీసుకెళ్తున్నారని సమాచారం. లక్ష్మీదేవిపల్లి మండలంలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అంబేద్కర్ వర్సిటీ డిగ్రీ సార్వత్రిక పరీక్షల నిర్వహణ తీరుపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**- ఇన్విజిలేటర్లకు బదులు విద్యార్థులే పరీక్ష నిర్వహణ**

జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ, భద్రాచలం, ఇల్లెందు మండలాల్లో మొత్తం 399 మంది ఓపెన్ డిగ్రీ అభ్యాసకులు ఉన్నారు. వీరిలో ప్రస్తుతం 369 మంది వార్షిక పరీక్షలు రాస్తున్నారు. అంబేద్కర్ యూనివరినసటీ పరిధిలో ఈ పరీక్షలు మే 31 నుంచి కొనసాగుతున్నాయి. పరీక్ష కేంద్రాల ఇన్విజిలేటర్లుగా విద్యార్థులను నియమించి నిర్వహణ చేపట్టారు. ఈ నియామకం నిబంధనలకు వ్యతిరేకం, వాస్తవానికి పర్యవేక్షకులు ఖమ్మం నుంచి రావాల్సి ఉంటుంది. పరీక్ష పత్రాలను పర్యవేక్షణాధికారి సమక్షంలో ఎపెన్ చేయాలి. కానీ సదరు అధికారి ఏదో ఓ సమయానికి రావడం మామూలైపోయింది. అధ్యయన కేంద్రం నిర్వాహకుల కనుసన్నల్లోనే పరీక్ష నిర్వహణ జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా సెల్‌ఫోన్లను లోపలకు అనుమతిస్తున్నట్లు తెలుస్తోంది. పరీక్షల ప్రారంభం నుంచి ఇదే తంతు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పరీక్షల నిర్వహణపై దృష్టి సారించి ఆరోపణలకు తావు లేకుండా మిగతా పరీక్షలు నిర్వహించాలి.

## ఖమ్మంలో వైద్య విద్యార్థిని ఆత్మహత్య

**ప్రభాతవార్త, ఖమ్మం క్రైం**



వైద్య విద్యార్థిని ఆత్మహత్య ఘటన ఖమ్మంలో కలకలం సృష్టించింది. ఖమ్మంలోని మమతా మెడికల్ కాలేజీలో మెడిసిన్ చదువుతున్న సముద్రాల మానస(22) అనే విద్యార్థిని ఆదివారం రాత్రి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకొని బలవన్మరణం చెందింది. ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్‌కు చెందిన మానస స్థానిక మమత మెడికల్ కళాశాలలో బీడీఎస్(మూడో సంవత్సరం) విద్యనభ్యసిస్తోంది. కాగా కళాశాల ఎదురుగా ఉన్న హాస్టల్ భవనంలోని నాలుగో అంతస్తులో ఈ ఘాతుకానికి పాల్పడింది. అయితే మానస ఆత్మహత్యకు దారితీసిన కారణాలు మాత్రం తెలియడం లేదు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మతోన్మాద అవినీతి రాజకీయాలను తుదముట్టించాలి

**కేరళ ప్రొటెం స్పీకర్ కేకే రేమా.. దోపిడి రహిత పాలనకై కమ్యూనిస్టులం ఐక్యం కావాలి**

**నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త**

దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదా అవినీతి రాజకీయాలను తుదమెట్టిస్తే తప్ప ప్రజలకు మేలు జరగదని కేరళ ప్రొటెం స్పీకర్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య జాతీయ ఉపాధ్యాక్షురాలు కేకే రేమా అన్నారు. ఈ రోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్లీనరీ సమవేశాల సందర్భంగా నర్సంపేటలో పాఖాల రోడ్డు నుంచి బస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాంరాజ్ టాకీస్ గ్రౌండ్‌లో వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేకే రేమా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఇండియా దోపిడి నుంచి విముక్తి కావాలని ప్రజలు సమాన హక్కులు కలిగి ఉండాలని కుల మత ప్రాంత విభేదాలు లేకుండా ప్రజాస్వామ్యంగా జీవించే హక్కు అందరికీ అమలు కావాలని విద్యా వైద్యం కూడు గూడు ఉపాధి హక్కు అందరికి కల్పించాలని కమ్యూనిస్టులు పోరాడుతుంటే అందుకు వ్యతిరేకంగా హక్కులను కాలరాసి ఐక్యతను చిన్నాభిన్నం చేసి దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులు కట్టబెట్టి స్వార్థపూరిత ప్రయోజనాల కోసం ఓట్లు సీట్లు అధికారం కోసమే పెట్టుబడిదారి అనుకూల పార్టీలు ముందుకు సాగుతున్నాయని ఈ క్రమంలో బిజెపి మోడీ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి మతోన్మాదాన్ని సైతం ప్రేరేపించి రాజకీయ లబ్ధిని పొందుతుందని ఆరోపించారు. దేశీయ వ్యవసాయాన్ని దివాలా తీయించి రైతులను కూలీలుగా మార్చి కట్టుబానిసలుగా చేసేందుకే నల్ల చట్టాలను రూపొందించిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు గత హామీలను విస్మరించిన మోడి ప్రభుత్వం మల్లి కొత్త నాటకాలను తెరలేపిందని అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారానే ప్రజా వ్యతిరేక పాలకులకు గుణపాటం వస్తుందని ఇది చరిత్ర చెప్పిన సత్యం అన్నారు. ఆ దిశలో ఎంసిపిఐయు కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బూర్జువ భూస్వామ్య పెట్టుబడిదారి పాలకులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యం కావాలని అప్పుడే కమ్యూనిస్టులకు ప్రజలకు విశ్వాసం పెరుగుతుందని ఎంసిపిఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి కా.మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. దేశంలో ఉత్పత్తి శక్తులైన బిసిలు, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలు రోజు రోజుకు ఆర్థికంగా వెనుకబడి పోతున్న దేశ, రాష్ట్ర బడ్జెట్లు పెరిగిపోతున్నాయని జనాభాలో తమ వాటాకు అనుగుణంగా బడ్జెట్ సంపాదన ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరాడుతున్న సామాజిక పోరాటాలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కనీసం బీసీ జన గణణ కూడా చేపట్టకుండా వివక్షత ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీలు సైతం ఎవరి ఇష్టానుసారంగా వారు విలువలకు తిలోదకాలు ఇచ్చి భూర్జువ పార్టీలతో పొత్తు పెట్టుకోవడం అసెంబ్లీ పార్లమెంట్ సీట్ల కోసం అంటకాగడం ప్రజలలో వ్యతిరేకత వస్తుందన్నారు. పెరిగిపోతున్న ప్రజా సమస్యలపై మతోన్మాద విధానాలపై కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యంగా ఉద్యమించి దేశానికి అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం, వల్లెపు ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కా.గాదెగోని రవి, కేంద్ర కమిటి సభ్యులు సెలినా కుంబం, సుకన్య, వనం సుధాకర్, వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, గోనె కుమారస్వామి, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, తూకారం నాయక్, ఎస్‌కే.నజీర్, కన్నం వెంకన్న, రాష్ట్ర నాయకులు నర్ర ప్రతాప్, నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, వస్కుల సైదమ్మ, మైదం శెట్టి రమేష్, తుడుం అనిల్, జబ్బర్‌నాయక్, సావిత్రి, గడ్డం నాగార్జున, కర్ర రాజిరెడ్డి, రాజాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### మాజీ ఎంపిపి దంపతులకు ఘనసన్మానం

కట్టంగూర్, జూన్ 4 ప్రభాతవార్త



మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని సాందీపని ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థులు 2003-2004 బ్యాచ్‌కు చెందిన వారు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనం జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ గురువులను పూలమాలలు, శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించి గత స్మృతులను నెమరువేసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ 20 సంవత్సరాల పదో తరగతి బ్యాచ్ మళ్లీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా తమ గురువులైన మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాందీపని పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ దంపతులు, పోగుల రాములుగౌడ్, కానుగు లింగయ్య, పటేల్ నర్సిరెడ్డి, ఎస్.శాలి, ప్రకాష్, నాగోజు శ్రీధర్, నాగిరెడ్డి, లక్ష్మి, కళావతి, పద్మ పాల్గొనగా పూర్వ విద్యార్థులు రెడ్డిపల్లి శంకర్, ముత్యాల లింగయ్య, ఐతగోని గౌతమ్, దండెంపల్లి వెంకన్న, మాదగోని సతీష్, చౌగోని సతీష్, శ్రీపాద పవన్, దయాకర్, గుండు నాగరాజు, ఆకుల వెంకన్న, బెల్లి నాగరాజు, రమేష్, ఇల్లెందుల వాసవి, బి.స్వప్న, సుంకరబోయిన కవిత, మంజుల, అనూష పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం

### భారీగా హాజరైన రైతులు, ప్రజాప్రతినిధులు

డిండి, జూన్ 4 ప్రభాతవార్త





డిండి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రైతు వేదిక వద్ద రైతులతో కలిసి ఎడ్లబండ్లపై ర్యాలీ నిర్వహించి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. రైతులతో కలిసి ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి మాధవరం సునీతా జనార్దన్‌రావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న, డిండి ఎంపిటిసి బుసిపాక వెంకటయ్య, ఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లయ్య, డైరెక్టర్లు శ్రీను, రాజేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ జహంగీర్, బలుముల తిరుపతయ్య, తందు చంద్రయ్యగౌడ్, తందు శ్రీనుగౌడ్, మండల తహశీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ గోపరాజు, ఏవో హేమలత, ఏ ఈఓ పరమేశ్వరి, సూపరిండెంట్ డానియల్, సీఈవో బాలెడ్డి, అంగన్వాడి సిబ్బంది లావణ్య, చంద్రకళ, ఏఎన్ఎం రుక్సానా, ఆశా సరిత రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి సోమవారం రోజు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా నేడు ఈనెల 5న జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్‌క్రిష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా అధికారులు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున నేడు జూన్-5న సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో తెలిపారు.

## బొడ్రాయి పండుగలో దూదిమెట్ల దంపతులు

నకిరేకల్, జూన్ 4 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర గొర్రెల,మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల రాజేశ్వరి బాలరాజు యాదవ్ గారి స్వగ్రామం పాలెంలో కుటుంబ సమేతంగా గ్రామంలో నెలకొల్పుతున్న బొడ్రాయి పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు ప్రజలతో కలిసి ఆప్యాయంగా మాట్లాడుతూ, గ్రామ దేవతకు ప్రతినిధిగా భావిస్తూ, గ్రామానికి గజ స్తంభం లాగా కొలిచే బొడ్రాయి కార్యక్రమం గ్రామంలోని యావత్తు సబ్బండ వర్గాల ప్రజలు కుల, వర్గ భేదాభిప్రాయాలు లేకుండా, మనమంతా కలిసి కన్నుల పండుగగా జరుపుకోవడం సంతోషంగా ఉందని కొనియాడారు. ప్రజలంతా కులమతాల కతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎదిగిన విద్యార్థిని నేత తమ గ్రామంలో జరిగే పండుగకు హాజరు కావడంతో యువత సంతోషంతో సంబరాలు జరుపుకున్నారు.

## నేడు రామన్నపేటలో విద్యుత్ విజయోత్సవం

కట్టంగూర్, జూన్ 4 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 5వ తేదీన నకిరేకల్ నియోజకవర్గంలోని రామన్నపేట మండలకేంద్రంలో విద్యుత్ విజయోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు మండల విద్యుత్‌శాఖ ఎఇ నోముల సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈకార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, విద్యుత్ వినియోగదారులు, విద్యుత్‌శాఖ ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా సురేష్ విజ్ఞప్తి చేశారు.

## కొండమడుగు కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

బీబీనగర్, జూన్ 4 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ కాంగ్రెస్ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షు నిగా పంజాల ఆంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షులుగా మంద పెంట య్య, చంద్రగాని రామకృష్ణ, ఎరుపుల ప్రేమ్‌రాజ్, బొబ్బిలి సాయి, కొడి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఎండి.అఫ్రోజ్, సంయుక్త కార్యదర్శిగా పల్లె జంగారెడ్డి, కోశాధికారిగా శేషు హనుమంతరావు, ఆర్గనైజింగ్ కార్యదరి ్శగా గోపి లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తోట మహేష్, ఉపాధ్యక్షునిగా గంజి సాయి, ప్రధాన కార్యదర్శిగా చిన్నగల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేశం విజయ్, కోశాధికారిగా శివగళ్ల ధనరాజ్, సోషల్ మీడియా కన్వీనర్‌గా కడప పవన్‌లు ఎన్నికయ్యారు.

## మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 4 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రావు, బిఆర్. అంబేద్కర్ విగ్రహాలను ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి, మాజీ జెడ్పీటిసి బొళ్ల శివశంకర్, బిసి సంక్షేమ సంఘం నాయకులు తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం బూర్గంపహాడ్ మండలం మర్రికుంటలో చోటుచేసుకుంది. మర్రికుంట గ్రామం వద్ద కారు ఫ్రంట్ టైర్ పగలడంతో అదుపు తప్పి ఆటోను ఢీ కొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు.

## గోదావరిలో మునిగి వ్యక్తి మృతి



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం గోదావరి నదిలో స్నానానికి వెళ్లి లోతు అంచనా వేయలేక గోదావరిలో ప్రమాదవశాత్తు మునిగి ఆంధ్రా గన్నవరం మండలంల రాజుల పాలెం గ్రామానికి చెందిన రాయుడు రామకృష్ణ(40) మృతి చెందాడు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనము



బీబీనగర్, జూన్ 4 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2004-05 పదవ తరగతి పూర్వ విద్యార్థుల 18వ వార్షిక సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో పాఠశాలలో పనిచేసిన మధురానుభూతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యరకమంలో పూర్వ ఉపాధ్యాయులు వీరేశం, సత్యనారాయణ, రామయ్య, సుధాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నరేందర్, శ్రీనివాస్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహేందర్, శ్రీనివాస్, అభిలాష్, రవి, భాను ప్రకాష్, మహిపాల్‌రెడ్డి, పూర్ణిమ, ప్రేమలత, గీత, వీరబాబు, శంకర్, రాజశేఖర్, పెంటేష్, సురేష్, వెంకటేశం తదితరులున్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలి



చౌటుప్పల్, జూన్ 4 ప్రభాతవార్త

నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులను చేపట్టాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక 13వ వార్డులో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆయన ఆదివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ వార్డులోని ప్రధాన సమస్య అయిన డ్రైనేజి పనులు, రోడ్డు నిర్మాణాలను చేపట్టడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో దామోదర్‌రెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ సుల్తాన్ రాజు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కాలనీ వాసులు , వేణు తదితరులున్నారు.

## దివ్యాంగుల బస్‌పాస్ మేళా

కోదాడ రూరల్, జూన్ 4 ప్రభాతవార్త

ఈ నెల 6వ తేదీ నుండి కోదాడ, మేళ్లచెరువు మండలాల పరిధిలోని గ్రామాల్లో కోదాడ ఆర్‌టిసి డిపో వారి ఆధ్వర్య ంలో దివ్యాంగుల బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. 6వ తేదీన గుడిబండ, 7న అల్వాలపురం, తమ్మర, 8న కాపుగల్లు, 9న గణపవరం, 10, 11 తేదీలలో కందిబండ గ్రామంలో, 12న హేమ్లాతండా, 13న మేళ్లచెరువు గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామపంచాయితీ కార్యాలయంలో క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.




## రాష్ట్రప్రభుత్వానికి ఉత్సవాలను నిర్వహించే నైతిక అర్హతలేదు

అశ్వాపురం,జూన్04,ప్రభాతవార్త.



ప్రజల ఆకాంక్షలను నెరవేర్చని కేసీఆర్ ప్రభుత్వానికి దశాబ్ది ఉత్సవాలను నిర్వహించే నైతిక అర్హతలేదని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నూపా భాస్కర్ విమర్శించారు. ఆదివారం మండలకేంద్రంలో కోళ్ళ వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని,నిరుద్యోగాన్ని పెంచిందని,ఐదు లక్షల కోట్ల రూపాయల అప్పులుచేసి ప్రజలపై భారం మోపిందని,కాంట్రాక్టు వ్యవస్థ వుండదనిచెప్పిన కేసీఆర్ అమలుచేయడంలో విఫలం అయ్యారని, రైతు రుణమాఫీ చేయలేదని,డబుల్ బెడ్‌రూం ఇండ్లు,పోడుభూములకు పట్టాలు జారీచేయడంలో విపలం అయ్యారని అన్నారు.రాష్ట్రం ఏర్పడ్డాక కష్టాలు కన్నీళ్ళు పేదలకు,భోగభాగ్యాలు కేసీఆర్ కుటుంబానికి దక్కాయని,కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలుచేసేందుకు అన్నివర్గాల ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ మణుగూరు సబ్‌డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్‌రెడ్డి,మండల ఆర్గనైజర్ కాంపాటి జీవన్,ఆర్ సాంభిరెడ్డి, రాములు, తాటి నరేష్, రాజు,బీమయ్య,రాజశేఖర్‌రెడ్డి,బుచ్చిరాములు, కీర్తి,శైలజ పాల్గొన్నారు.

## నేడు మండలంలో ప్రభుత్వ విప్ రేగా పర్యటన

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4:



నేడు మణుగూరు మండలంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించనున్నారు. తొలుత ఉదయం 8:30గంటలకు మణుగూరు అంబేద్కర్ సెంటర్ నుండి బొంబాయి కాలనీ వరకు రూ.9 కోట్ల వ్యయంతో నిర్మించే రోడ్డు, సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఉదయం 9 గంటలకు షాదీఖానా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పర్యటనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధికారులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావులు కోరారు.

## రైల్వే శాఖ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4:

రైల్వే శాఖ నిర్లక్ష్యం వల్లనే ఒరిస్సాలోని బాలేశ్వరం జిల్లా బహుగాన్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ప్రమాదం జరిగిందని మణుగూరు మండల సీపీఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ ప్రమాదంలో 300లకు పైగా ప్రయాణికులు మృతి చెందారని ఎంతో మంది గాయాలపాలయ్యారని అన్నారు. ఈ ప్రమాద ఘటనకు బాధ్యత వహిస్తూ తక్షణమే రైల్వే మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బొల్లం రాజు, సత్రపల్లి సాంబశివరావు, నర్సింహారావు, లెనిన్‌బాబు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు సింగరేణి ప్రగతి రన్

**-సింగరేణి ఆధ్వర్యంలో రాష్ట్ర అవరతణ దశాబ్ది ఉత్సవాలు**

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4:



ఈ నెల 5న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా నందు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 5న ఉదయం 8 గంటలకు జీఎం కార్యాలయం నందు జాతీయ జెండా ఆవిష్కరించి అక్కడి నుండి 8:30 గంటలకు సింగరేణి ప్రగతి రన్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ రన్ భద్రాద్రి స్టేడియం వరకు చేరుకుని రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర రవాణ శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరవుతారన్నారు. ఈ ఉత్సవాల్లో ఉత్తమ ఉద్యోగులకు సన్మానంతోపాటు ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం మధ్యాహ్నం సామూహిక సహపంక్తి భోజనాలు భద్రాద్రి స్టేడియం నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, యూనియన్ల నాయకులు, మణుగూరు పట్టణ, పరిసర గ్రామాలు అధిక సంఖ్యలో పాల్గొని దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మణుగూరు ఏరియా ఉత్తమ కార్మికులు వీరే

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4:




పనిలో రక్షణ, అంకితభావంతో సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాల సాధనకు పని చేసిన మణుగూరు ఏరియాలోని నలుగురు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా, ఇద్దరు అధికారులను ఉత్తమ అధికారులుగా ఎంపిక చేశారు. ఈ నెల 5న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు ఉత్తమ ఉద్యోగులను, అధికారులను సన్మానించనున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ ఆదివారం తెలిపారు. డి.కార్తిక్(ఈపీఆపరేటర్ – మణుగూరు ఓసీ), ఏకె ముత్తప్ప (ఈపీ ఆపరేటర్ – మణుగూరు ఓసీ), బి.జయరాజ్(సెక్యూరిటీ గార్డు ఎస్అండ్‌పీసీ), పి.శ్యామ్‌ప్రసాద్(ఫిట్టర్ ఏరియా వర్కుషాప్)లను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో ప్రథమ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన డి.కార్తిక్(ఈపీఆపరేటర్ – మణుగూరు ఓసీ)ను కొత్తగూడెం కార్పోరేట్‌లో సెంట్రల్ ఫంక్షన్ నందు సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు.

**ఉత్తమ అధికారులు...:** మణుగూరు ఏరియా పీకేఓసీలో పని చేస్తున్న డి.శ్రీనివాసరావు (ఎస్ఈ (ఈఅండ్ఎం)– పీకేఓసీ), ఎస్.పాల్గుణచారి(డీవైఎస్ఈ (ఈఅండ్ఎం) – మణుగూరు ఓసీ), ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక అయ్యారు. ఈ నెల 5న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా భద్రాద్రి స్టేడియంలో సన్మానించనున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు.

# సంరక్షణ దినోత్సవ వేడుకలు

**హాజరైన ఎంఎల్ఎ, ఎస్పీ,**

**అడిషినల్ కలెక్టర్**

**బతుకమ్మ ఆడిన**

**మహిళా కానిస్టేబుల్స్**

భూపాలపల్లి, జూన్04, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో ఆదివారం సురక్షా దినోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా పెట్రో కార్ బ్లూకోర్టు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరు కాగా ఎస్పీ సురేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసిఆర్ రక్షణ శాఖ



విషయంలో ఎంతో శ్రద్ధ చూపటం జరిగిందని, దేశ నేర విభాగ నియంత్రణలో 2వ స్థానంలో తెలంగాణా రాష్ట్రం నిలిచిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం నూతన వాహనాలను అందించి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారని అన్నారు. రాష్ట్ర రాజధానిలో పోలీస్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి నేర నియంత్రణలో రాష్ట్రంను అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. మహిళల భద్రత విషయంలో హోం శాఖ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు అనంతరం అనేక మార్పులను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ శ్రీనివాస్, డిఎస్పీలు రాములు, రాంమోహన్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా పరిషత వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఫ్రెండ్లీపోలీసింగ్' తో ప్రజల రక్షణలో పోలీస్‌లు

## -అత్యాధునిక పరిజ్ఞానంతో 'డేగనేత్రం'

## పోలీస్‌సురక్ష దినోత్సవంతో మధిర టౌన్ ఎస్ఐ సతీష్‌కుమార్

మధిర,జూన్4(ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ప్రజల రక్షణ శాంతిభద్రతల పరిరక్షణలో కీలకమైన మార్పులు చోటుచేసుకున్నాయని మధిర పట్టణ ఎస్ఐ సోమసతీష్‌కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణదినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా ఆదివారం పోలీస్‌సురక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైరాసబ్‌డివిజన్ పరిధిలో వైరా పట్టణంలో నిర్వహించిన కార్యక్రమం అనంతరం మధిర పట్టణంలోని ఆర్యవైశ్యకళ్యాణమండపంలో సిఐ మురళి ఆదేశాల మేరకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి పెద్దఎత్తున్న యువత,స్థానికప్రముఖులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో కొనసాగిన పోలీస్‌శాఖ విధివిధానాలలో సాంకేతికపరిజ్ఞానాన్ని మిళితం చేసి రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని డేగకళ్ళతో(సిసికెమెరాలతో) కమాండ్‌కంట్రోల్ సిష్టంతో నిత్యం పర్యవేక్షించడం ద్వారా నేరాల నియంత్రణకు,సైబర్‌క్రైమ్ నేరస్తులను గుర్తించడానికి జరిగిన కృషి దేశంలోకాకుండా ప్రపంచంలోనే తెలంగాణ పోలీస్‌కు



గుర్తింపునిచ్చిందన్నారు. అలాగే సత్వర సేవలకోసం డయల్100', మహిళలు, యువతులు, విద్యార్థినీల రక్షణకు 'షీటీం'లను, పటిష్టం చేయడం ద్వారా రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న ర్యాగింగ్, ఇతర అఘాయిత్యాలను, నేరాలను అదుపుచేసుకునేందుకు పోలీస్‌శాఖ కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. బ్లూకోట్,ప్రత్యేక పెట్రోలింగ్ వ్యవస్థను ఏర్పాటుచేయడం ద్వారా ప్రత్యేకించి 'స్నేహపూర్వక' పోలీసింగ్ విధానం అమలుచేయడం ద్వారా ప్రతిఒక్కకు తమకు జరిగిన అన్యాయాన్ని చట్టపరిధిలో న్యాయం కోసం పోలీస్‌స్టేషన్లను ఆశ్రయించే పరిస్థితిని మరింత చేరువలోకి తీసుకురావడం ద్వారా పోలీస్‌స్టేషన్లు సామాన్యుడికి కూడా చట్టపరిధిలో న్యాయం చేసేవిగా రూపుదిద్దుకున్నాయన్నారు. అలాగే రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణ, నిషేధిత గుట్కా,గంజాయి,ఇతర మాదకద్ర



వ్యాలపై కట్టుదిట్టమైన నియంత్రణను కొనసాగిస్తూ ఆదర్శంగా రాష్ట్రం నిలిచిందన్నారు. మధిర సర్కిల్ పరిధిలోని మధిరటౌన్, రూరల్,ఎర్రుపాలెం,బోనకల్ పిఎస్‌లలో 'ఫ్రెండ్లీపోలీసింగ్'ను అమలుచేస్తున్నామన్నారు. అంతరాష్ట్రసరిహద్దు కలిగిన సర్కిల్ పరిధిలో నిరంతర గస్తీతో శాంతిభద్రతలు,నేరాల నియంత్రణకు కృషిచేస్తున్నామన్నారు. చట్టంను అమలుచేస్తూ ప్రజలరక్షణ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్‌శాఖ చేస్తున్న విధినిర్వహణ బాద్యతలకు ప్రజలు కూడా తమవంతు తోడ్పాటును అందించి నేరరహిత తెలంగాణ ఏర్పాటులో బాగస్వాములుకావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్‌లు రవీందర్‌రెడ్డి, రామారావు,బ్లూకోట్ కానిస్టేబుల్‌లు రమేష్,శివ,ప్రసాద్ ఉన్నారు.

# కాంగ్రెస్‌పాలనతోనే ప్రజలకు సంక్షేమం

## -హాత్‌సేహాత్‌జోడో లో కాంగ్రెస్ నాయకులు

మధిర,మే25(ప్రభాతవార్త)

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన తరువాత బంగారుతెలంగాణ పేరుతో మాటలతో అమలుకాని హామీలతో సిఎంకెసిఆర్ పాలనచేస్తున్నారని, దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని, అన్నివర్గాలకు సంక్షేమం అందుతుందని కాంగ్రెస్‌నాయకులు పేర్కొన్నారు. హాత్‌సేహాత్‌జోడో ప్రచారంలో బాగంగా మండల పరిధిలోని దేశినేనిపాలెం గ్రామంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. మాజీ ఎఎంసిఛైర్మన్ తూమాటి నర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ఆవులకిరణ్‌లతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధి సందేశ పత్రాలను పంపిణీచేసారు. ఈసందర్భంగా మండల కమిటి



అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం బడ్జెట్‌లో దళిత,గిరిజనుల అభ్యున్నతికి భారీగా నిధులు కేటాయింపులు చేస్తున్నట్లు చెపుతున్నా,ఆనిధులను వారికోసం ఖర్చుచేయకుండా దారిమళ్ళిస్తూ సబ్‌ప్లాన్‌కు తూట్లు పొడుస్తున్నదన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతికి చట్టంచేసి అమలుచేసిన సబ్‌ప్లాన్‌ను అమలుచేయకుండా సిఎం కెసిఆర్ ఆవర్గాలపట్ల కపటప్రేమను నటిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే సబ్‌ప్లాన్‌తో పాటు పేదవర్గాలకు, రైతులకు, యువతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా పాలనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు చావావేణు,ముఖ్యనాయకులుకోనాధనికుమార్,తూమాటినవీన్‌రెడ్డి,పులిబండ్లచిట్టిబాబు,కర్నాటిరావ రారావు, పారుపల్లివిజయ్, దారా బాలరాజు,అద్దంకి రవికుమార్, బుచ్చిరామయ్య,చక్రి,తదితరులున్నారు.

# 200 కుటుంబాలు బిఆర్ఎస్‌కు రాజీనామా

## పొంగులేటి బాటలో పయనం...

కామేపల్లి, జూన్ 4 (ప్రభాతవార్త :

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి 200కుటుంబాలు ఆదివారం రాజీనామా చేశారు.తామంతా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాటలో నడుస్తామని రాజీనామా చేసిన నేతలు స్పష్టం చేశారు.రాజీనామా చేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు తొండల ముత్తయ్య,పీఏసిఎస్ డైరెక్టర్ మేకపోతుల మహేష్‌గౌడ్, మొగిలి విజయ,మాజీ మండల అధ్యక్షులు బానోత్ నర్సింహానాయక్, గుంటుపల్లి వెంకట్రావు,గిరిజన నాయకులు ధరావత్ హరిచంద్ర, బండి లక్ష్మీనర్సు,పల్లె ఉపేందర్‌రావు,చల్లా వెంకన్న, బత్తుల రాంబాబు,జలగం శ్రీను,బానోత్ లచ్చిరాం తదితరులు ఉన్నారు.మరో 450కుటుంబాలు



కూడా అనతి కాలంలోనే మేకల మల్లిబాబు యాదవ్ సారథ్యంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాటలో నడిచేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.రాజీనామా వివరాలను వెల్లడించిన కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు,వార్డ్ మెంబర్ బానోత్ లక్ష్మణ్‌నాయక్,మాజీ ఉపసర్పంచ్ ధారావత్ లాలు,మత్స్యసహకార సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు,రాయల నాగశంకర్, బండి ఎల్లయ్య, వంజుల చిరంజీవి, గుగులోత్ సక్కుభాయి,చంద్రు,తురక భిక్షం పాల్గొన్నారు.




## 'ప్రజాశాంతి'పార్టీలో చేరిన కొప్పుల

మధిరటౌన్,జూన్4(ప్రభాతవార్త)

వైస్సార్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు మాటూరు గ్రామానికి చెందిన కొప్పులశ్రీనివాసరావు ఆదివారం ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆదివారం ఖమ్మంకు వచ్చిన ప్రజారాజ్యంపార్టీ అధినేత డా.కెఎ.పాల్ ఈయనను కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దివంగత సిఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డిపై అభిమానంతో వైఎస్‌జగన్‌నేతృత్వంలోని వైసిపిలో చేరి పార్టీలో పనిచేయడం జరిగిందని, ప్రసుత్తం తెలంగాణాలో వైసిపి లేని పరిస్థితితో ప్రజాశాంతి పార్టీలో చేరుతున్నట్లు కొప్పులతెలిపారు. తెలంగాణాలో రానున్న ఎన్నికల్లో ప్రజారాజ్యంపార్టీ అన్ని నియోజకవర్గాల్లో పోటీచేయనున్నదని, ఈక్రమంలో జిల్లాలో పార్టీని బలోపేతం చేసే బాద్యతలను నియోజకవర్గాల వారిగా పారదర్శకంగా ప్రజాసేవచేసే ఉత్సాహవంతులైన నాయకులకు యువతకు అప్పగించనున్నట్లు కెపాల్ పేర్కొన్నట్లు తెలిపారు.త్వరలోనే మధిరలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేసే దిశగా కార్యచరణను ప్రారంభించడంతో పాటు నియోజకవర్గంలో కెపాల్ పర్యటించనున్నారని కొప్పుల తెలిపారు.

## దాడి సంఘటనపై పరస్పర కేసులు నమోదు

మధిరటౌన్,జూన్4(ప్రభాతవార్త)

మధిర పట్టణంలోని శ్రీలక్ష్మిగణేష్ బార్ అండ్‌రెస్టారెంట్‌లో శనివారం రాత్రి యాజమాన్య బాగస్వాముల మద్య జరిగిన ఘర్షణకు సంబందించి పరస్పర కేసులను నమోదుచేసినట్లు ఎస్ఐ సోమసతీష్‌కుమార్ తెలిపారు. శనివారం రాత్రి బార్‌లోకి వచ్చిన విశ్రాంత ఉపాధ్యాయుడు మందడపు రామారావు కుటుంబసభ్యులు తనపై అకారణంగా దాడిచేసి కొట్టారని బాదితుడు కాళేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుపై వారిపై, మందడపురామారావు ఇచ్చిన మరో ఫిర్యాదుపే కాళేశ్వరరావుపై పరస్పరదాడుల విషయమై కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ తెలిపారు. ఈబార్‌లో ఇరువురు వాటాదారులుగా ఉన్నారని, మేనేజ్‌మెంట్‌లో వచ్చిన స్పర్ధల నేపథ్యంలో ఈసంఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం.

## బీపీ, షుగర్ క్యాంపు విజయవంతం



బోనకల్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మేఘ శ్రీ హాస్పిటల్ నందు ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బీపీ, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వైద్యులు టి.పవన్‌కుమార్ మాట్లాడుతూ.. బిపి, షుగర్‌లతో బాధపడేవారు తప్పనిసరిగా మందులను క్రమం వాడడం వల్ల బిపి, షుగర్‌లు అదుపులో ఉంచుకోవచ్చన్నారు. పట్టణ ప్రాంతాలకు ఆసుపత్రులలో బీపీ, షుగర్లకు రూ.వేలల్లో ఖర్చు చేయాల్సి ఉంటుందని, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో రూ.100కే నెలకు సరిపడ మందులను అందజేస్తున్నామని, ఈ క్యాంపును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకున్నప్పుడే ఈ క్యాంపు ముఖ్య ఉద్ధేశ్యం సార్ధకత అవుతుందన్నారు.

దీనితోపాటు ప్రతి ఆదివారం అన్ని రకాల సర్జరీలు ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఈ క్యాంపులో 100 మంది పేషంట్లకు నెలకు సరిపడ మందులను బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్‌కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీడబ్ల్యూఏటీఎస్ జిల్లా అధ్యక్షుఉ బొమ్మినేని కొండలరావు, సిపిఐ మండల నాయకులు ఏలూరి పూర్ణచంద్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్‌నాథ్, యంగలగిరి, పండగ గోపి తదితరులు పాల్గొన్నారు.




# హోంగార్డులకు న్యాయం చేసేదెప్పుడు

**- ఒకటో తేదీన పోలీసు ఉద్యోగులకు జీతం ఇచ్చే దమ్ముందా**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం టౌన్, జూన్ 4 - ప్రభాతవార్త:* తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందనే ఆనందాన్ని 9 ఏళ్లలో ఒక్కసారి కూడా సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చూపించలేకపోయిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. పోలీసు సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడఆరు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ హోంగార్డుడలను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారని, అది ఎందుకు నెరవేర్చలేకపోయారో రాష్ట్రంలో ఉన్న హోంగార్డులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా లాంటి సౌకర్యాలు కల్పించి కడుపులో పెట్టుకొని చూసుకుంటామని కేసీఆర్ మాయమాటలు చెప్పి మోసం చేశారని ఆరోపించారు. విధి నిర్వహణలో హోంగార్డు ఒకవేళ మరణిస్తే కారుణ్య నియామకాల్లో వారి కుటుంబ సభునయలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 2012వ సంవత్సరం ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన వారికి ఎందుకు ప్రమోషన్లు ఇవ్వడం లేదో సీఎం కేసీఆర్ సమాధానం ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో పోలీసులకు ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు, డీఏలు సకాలంలో ఇవ్వకపోవడానికి గల కారణాలు ఏంటో ఇకనైనా చెప్పాలని డిమాండ్ చేశారు. గంధం మల్లికార్జున్‌రావు, శనిగరపు నిరంజన్ కుమార్, అల్లకొండ శరత్, సందేల సందీప్, తాటిపాముల హరికృష్ణ పాల్గొన్నారు.

## జామా మసీద్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



*జూలూరుపాడు, జూన్ 4 - ప్రభాతవార్త:* మండల కేంద్రంలో జూలూరుపాడులోని జమా మసీద్ కమిటీని ఆదివారం ముస్లీం పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా షేక్ జానీమియా, ప్రధాన కార్యదర్శిగా షేక్ బాలాజీ, షేక్ జాన్‌బాబు, షేక్ మహబూబ్ పాషా, మరో ఐదుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## పేదల ఆధీనంలో ఉన్న భూములకు ప్రభుత్వమే కల్పించుకొని పట్టాలు జారీ చేయాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*పాల్వంచ, జూన్ 4 - ప్రభాతవార్త:*



పట్టణ పరిధిలోని 727 సర్వే నంబర్‌లో పేదల ఆధీనంలో ఉన్న భూములకు ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టాలు జారీ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రాకామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి రేవంత్ నగర్ ప్రాంతాన్ని సందర్శించారు. ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం సర్వే నిర్వహించి బీపీఎల్ కింద వారికి గుర్తించి వారికి యాజమాన్య హక్కులు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఒక్కొక్క కుటుం బానికి నివాసయోగ్యానికి అనుకూలంగా స్థలం కేటాయించాలన్నారు. అదే విధంగా 120 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు వచ్చే వరకు బీఎస్పీ పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతాన్ని నమ్ముకొని జీవిస్తున్న స్థానికులకు నివసించేందుకు సరైన గూడు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, వానపాకుల రాంబాబు, అరిగే గోపికృష్ణ, అజ్మీరా లక్ష్మణ్, బోడా నిర్మల పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షునిగా గబ్బేట బాబు

*రాయపర్తి, జూన్ 4, ప్రభాతవార్త* మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గబ్బేట బాబు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించడం జరిగింది. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లేంగుల యాదగిరి, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో పోలీస్ సురక్షా దినోత్సవం

**- ర్యాలీలో పాల్గొన్న విప్, ఎమ్మెల్యే**

*పాల్వంచ క్రైం, జూన్ 4 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో పోలీస్ సురక్షా దినోత్సవ ర్యాలీకి పాల్వంచలో స్వాగతం పలికారు. ఆదివారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్షా దినోత్సవ ర్యాలీని కొత్తగూడెం నరుంచి పాల్వంచకు చేరుకున్న సందర్భంగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్‌ల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ ర్యాలీలో కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్, విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులకు ఘన స్వాగతం పలికారు. ఘనంగా ర్యాలీ జరిగింది. విధి నిర్వహణలో 24 గంటలు పోలీసులు ప్రజలకు చేరువలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి నష్టపరిహారం ఇవ్వాలి

*చంద్రుగొండ, జూన్ 4 - ప్రభాతవార్త:* రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం చంద్రుగొండ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం ఉదయం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాయి రాజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామడుగు వెంకటాచారీ మాట్లాడారు. ఒరిస్సా కోరమాండల్ ట్రైన్ ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. సరైన సిగ్నల్స్ వ్యవస్థ లేక, ప్రభుత్వ రైల్వే రంగంలో ఉద్యోగాల నియామకం లేక పోవడం వల్లనే ఇలా జరిగిందని, ఇది దేశంలోనే మూడవ అత్యంత ప్రమాదకరమైన సంఘటనగా చూడటం జరుగుతుందని అన్నారు. గాయాలైనటువంటి వారికి ప్రభుత్వం వైదనయం తక్షణమేం అందించాలని కోరారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, పార్టీ సభ్యులు బత్తుల నాగేశ్వరరావు, అబ్దుల్ రెహమాన్, నాగుల్ మీరా, తలారి కల్యాణ్, తంబళ్ల మంగయ్య, నరసింహారావు, రాజు క ఒండ, వంశీ, రెడ్డిలు పాల్గొన్నారు.



## నగల దుకాణంలో భారీ చోరీ



*సుజాతనగర్, జూన్ 4 - ప్రభాతవార్త:* మండల కేంద్రంలోని నగల దుకాణంలో భారీ చోరీ జరిగిన సంఘటన ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని భవాని జ్యువెలరీ షాపులో వెనుక గోడ రంధ్రం పెట్టి దుకాణంలోకి ప్రవేశించి సుమారు 50 లక్షల రూపాయలు విలువ చేసే బంగారం, వెండి నగలు దొంగిలించినట్లు తెలిపారు. అలువాల శంకర్ అనే వ్యక్తి సుజాతనగర్ మండల కేంద్రంలోని గత తొమ్మిది సంవత్సరాలుగా నగలు వ్యాపారం చేస్తున్నాడు. గత నెల 31వ తేదీన వాళ్ల అత్తగారి ఊరిలో బొడ్రాయి మహోత్సవం ఉండటంతో కుటుంబంతో సహా ఊరికి వెళ్లారు. అది గమనించిన వేరే రాష్ట్రానికి చెందిన గొంగలు బిల్డింగ్ యజమాని వదనదకు వెళ్లి తాము బట్టలు వ్యాపారం చేయడానికి వచ్చామని, తమకు రూమ్ అద్దెకు కావాలని చెప్పడంతో బిల్డింగ్ యజమాని అద్దెకు ఇవ్వడంతో వెనుక గోడకు రంధ్రం పెట్టి గ్యాస్ కట్టర్‌ల సాయంతో లాకర్‌లను పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. సీసీ కెమేరాలు సైతం ధ్వంసం చేశారు. దుకాణంలోని బంగారం, వెండి నగలను పూర్తిగా దొంగిలించారని తెలిపారు. దుకాణం యజమాని ఆదివారం ఉదయం దుకాణం తెరువగా దుకాణంలో నగలు కనిపించకపోవడంతో పాటు గోడకు రంధ్రం కనిపించడంతో దుకాణంలో చోరీ జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్థానిక పోలీసులు క్లూస్ టీమ్ సాయంతో సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన విధానాన్ని పరిశీలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమాకాంత్, ఎస్సై తిరుపతి తెలిపారు. ఇది అంతర్‌రాష్ట్ర దొంగల పనేనని, వారిలో త్వరలో పట్టుకుంటామన్నారు. ఒక నెల రోజుల వ్యవధిలో నాలుగు వరుస చోరీలు జరగడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# లక్షగొంతుకల రణనినాదమే ప్రజాగర్జన బహిరంగ సభ

**- ప్రచార వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన కూనంనేని**



కొత్తగూడెం, జూన్ 4 - ప్రభాతవార్త: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండాగా చేసుకొని జూన్ 11న నిర్వహిస్తున్న ప్రజాగర్జన బహిరంగ సభ లక్ష గొంతుకల రణనినాదమని, పాలకులు ప్రజా సమస్యల ఎజెండాపై స్పందించకుంటే పోరాట ఉద్భృతిని పెంచి పాలకుల్లో వణుకుపుట్టిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. ఈ నెల 11న జరిగే ప్రజాగర్జన బహిరంగ సభ ప్రచార వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆదివారం చుంచుపల్లి మండలం, గౌతంపూర్ కాలనీలో సింగరేణి కార్మిక ప్రాంతంలో ఆవిష్కరించి విడుదల చేశారు. అనంతరం మండలంలోని రుద్రంపూర్, గౌతంపూర్, పెనుబల్లి, పెనగడప, త్రీ ఇంక్లైన్ ఏరియా, ఉమ్మడి చుంచుపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలు, బస్తీలు, కార్మిక క్షేత్రాలు విస్త్రతంగా పర్యటించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, పోడు సాగుదారులకు పట్టాలు, రాజ్యాంగ లౌకిక వ్యవస్థల పరిరక్షణ ఎజెండాగా బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. బీజేపీ పాలనలో ప్రజల్లో అభద్రతాభావం నెలకొందని, ఈ పరిస్థితిలో ప్రజలందరూ ఏకమై దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతిపరులు, అక్రమార్కులకు బీజేపీ అండగా నిలుస్తోందని, ప్రజలకు చెందాల్సిన సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. హిందుత్వ ఎజెండాతో ప్రజల మధ్య చిచ్చుపెడుతూ రాజ్యాంగ, లౌకిక వ్యవస్థ భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, బందెల నర్సయ్య, దుర్గారాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వీరస్వామి, మల్లికార్జున్‌రావు, రత్నకుమారి, తోట రాజు, గుమ్మడి సాగర్, సంపత్‌రావు, రాంచందర్, సలిగంటి బాబు, భాగం మహేశ్వరరావులు పాల్గొన్నారు.

## చురుకైన జీవన శైలి కోసం న్యూట్రిషన్‌సెంటర్ ప్రారంభం

పాల్వంచ, జూన్ 4 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని దమ్మపేట సెంటర్ నెహ్రూనగర్‌లో ఆరోగ్యకరమైన చురుకైన జీవనశైలి కోసం జోనయతి జగన్ ఆధ్వర్యంలో ఆదివారం న్యూట్రిషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఈఎన్‌టీ స్పెషలిస్టు డాక్టర్ బీఎస్ రావు, సురేష్ ఫాంఢ్య, మాలు నాగేశ్వరరావు, రమేష్ రాథోడ్, రామ రాజేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి జగన్‌లు మాట్లాడుతూ... మన ఆరోగ్యం అనేది మనం తీసుకునే మంచి బ్రేక్ ఫాస్ట్ మీద ఆధారపడి ఉంటుందని, మీ ఆరోగ్యం, సరైన ఆహారపు అలవాట్లు గురించి తెలుసుకోవడానికి



ఆరోగ్యంగా ఆనందంగా జీవితం గడప టానికి, ఆరోగ్యకరమైన నూతన స్నేహితులను కలవడానికి ఉంటుందని అన్నారు. ప్రజలు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా అందరూ కూడా హైదరాబాద్ వెళ్లడం అనేక ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న సమస్యలు చూసి ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.

## ఘనంగా బాలసుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు

పాల్వంచ, జూన్ 4 - ప్రభాతవార్త: గాన గంధర్వుడు ఎస్‌పీ బాలసుబ్రహ్మణ్యం పుట్టినరోజు సందర్భంగా ఖాసీం న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో బాలు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఖాసీం మాట్లాడుతూ... బాలు 43 వేల పాటలు పాడి మనల్ని అలరించారని, ఆయన పాడిన కొన్ని పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఖాసీం, రహీం, మోలా, మస్తాన్, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ వినియోగదారులకు సురక్ష దివస్

పాల్వంచ, జూన్ 4 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సురక్ష దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కిన్నెరసానిలో గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ వాడకంలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుకోకుండా ప్రమాదాలు ఏమైనా జరిగినప్పుటు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సోయం కృష్ణ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ త్రినాథ్ బాబు, హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**- పెద్దమ్మగుడిలో వైభవంగా చండీహోమం**

పాల్వంచ, జూన్ 4 - ప్రభాతవార్త:



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. పౌర్ణమి రోజున నిర్వహించే ఛండీహోమం దేవస్థానం ఆవరణలోని యాగశాలలో నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో వేద మంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని దేవాలయం నుంచి యాగశాలకు తీసుకొచ్చారు. మంటపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. 17 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2516 రుసుము చెల్లించి ఛండీహోమంలో పాల్గొన్నారు. అమ్మవారి భక్తులు సామినేని రమేష్ లక్ష్మీకుమారి దంపతులు తన కుమారుడు లోహిత్ సూర్య జన్మదినం సందర్భంగా భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో రజనీకుమారి, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, కిలారు నాగమల్లేశ్వరరావు, చింతా నాగరాజు, గందం వెంగళరావు, సంకా వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.




## రైలుప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలి

**- టీవీపీఎస్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ**

కొత్తగూడెం టౌన్, జూన్ 4 - ప్రభాతవార్త:



ఒడిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం మూడు రైళ్లు ఢీకొన్న దుర్ఘటనలో సుమారు 300 మంది మృతి చెందడం, వెయ్యి మందికి పైగా గాయపడటం పట్ల తెలంగాణ విభిన్న ప్రతిభా వంతుల సంఘం వ్యవస్థాపకుడు, వీజేఏసీ చైర్మన్ గుండపనేని సతీస్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆదివారం మొర్రేడు వాగు వంతెన నుంచి బస్టాండ్ అమరవీరుల స్థూపం వరకు శాంతి రానయలీ నిర్వహించి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.20 లక్షలు నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, మాలోత్ జగ్గుదాస్, మేడి ప్రవీణ్, కళాబాబురెడ్డి, నాగేశ్వరరావు, సాయిబాబా, గట్ల రమేష్, శైలజ, సున్నం కరుణాకర్, చాంద్‌పాషా, రహీముద్దీన్‌లు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ**

కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 4 - ప్రభాతవార్త: జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో త్రీ ఇంక్లైన్‌లోని తెలంగాణ క్రీడా మైదానంలో మే ఒకటి నుంచి 31వ తేదీ వరకు కొనసాగిన వేసవి శిక్షణ శిబిరం నేటితో ముగిసింది. పలు ప్రాంతాలకు చెందిన 50 మంది బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ శిక్షణ శిబిరం జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశీహుస్సేన్ పర్యవేక్షణలో కోచ్‌లు పెద్దపాటి నిహారికవనయవహరించారు. రెండు పూటలు నెల రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. నెల రోజుల పాటు పిల్లలు నేర్చుకున్నా మెళకువలను వారి ప్రతిభా పాఠవాలను గుర్తించేందుకు నిర్వహించిన అండర్ 15 జిల్లా స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించగా బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ పొందారు. వీరికి మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ, పోలీస్ ఇన్‌స్పెక్టర్ దామోదర్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్ కాపుకృష్ణలు సర్టిఫికెట్లను అందజేశారు. బాలబాలికలు అంతా చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంగోత్ మోతి, ఎంపీటీసీ బోడా శారద, ఆదినారాయణ, వెంకటప్రసాద్, చింతా విఠల్, ఇనిగాల మొగిలి, కూచన కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.






## సాయి కృష్ణకు యూపీఎస్సీ 292 ర్యాంకు రావడం భద్రాద్రికి గర్వకారణం

**-ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవ రెడ్డి**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలానికి చెందిన పెరుమాళ్ళ నరసింహారావు, హైమావతిల ప్రథమ కుమార్తె, కుమారుడు గ్రంధి సాయి కృష్ణ యుపీఎస్సీలో ఇటీవల వెలువడిన వాటిలో 292వ ర్యాంకు సాధించి ఔరా అనిపించాడు.కాగా ఆదివారం భద్రాచలం వచ్చిన సాయి కృష్ణకు ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, వారి బంధువులు, స్నేహితులు వెంకటేశ్వర సేవా సమితి మహిళామణులు అత్యదిక సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికి హారతులు ఇచ్చి, పూలదండలతో, దృశాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ..



భారతదేశంలో అత్యున్నతమైన చదువు చదివి ఒక జిల్లాకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఎంతోమంది పేద ప్రజలకు సర్వీస్ చేసే భాగ్యం అదృష్టం కలిగిందని, అటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సూచించారు. ప్రజల కష్టాలు తీర్చేలా కష్టపడాలని, ఎల్లవేళలా రాముడు ఆశీస్సులు మీ మీద ఉండాలని ఆకాంక్షించారు. బంధుమిత్రులందరూ చక్కటి విజయాన్ని సాధించిన సాయి కృష్ణకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో చక్కటి అవకాశాల్ని అందిపుచ్చుకొని అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అక్కడికి విచ్చేసినటువంటి బంధువులు, స్నేహితులు, మిత్రులు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మేనమామలైన హరీష్ దంపతులు, ఉదయ్‌భాస్కర్ దంపతులు, మరో తాతయ్య దేవస్థానం అధికారి రామారావు దపంతులు పాల్గొని ఆశీర్వదించారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీ బతుకులతో చెలగాటమాడుతుంది

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండల కేంద్రంలో ఆదివారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) చర్ల మండల అధ్యక్షులు మొడెం విజయరామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పాండు హేమ సుందర్ మాట్లాడుతూ.. జీవో నెంబర్ ఎంఎస్ 03ని పురుద్ధరించుకొనుటకు జీవో నెంబర్ 3ని చట్టం చేయలని ఆదివాసి యువతి, యువకులు మిలింటెడ్ ఉద్యమాలకు ఈనెల 20 నుండి శ్రీకారం సిద్ధం కావాలని, ఏజెన్సీలో ఎస్టీ రిజర్వేషన్‌ని అడ్డంగా అనుభవిస్తున్న లంబాడాలను తరిమికొట్టే దిశగా ప్రతి ఒక్కరు సైనికుల తయారు కావాలని, అలాగే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలపై సవతి తల్లి ప్రేమ చూపుతూ కొత్తగా 11 బీసీ కులాలను ఎస్టీలో కలుపుతూ అసెంబ్లీలో తీర్మానించడం చాలా విడ్డూరమని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీ బతుకులతో చెలగాటమాడుతుందని, అలాగే సీతారామ ప్రాజెక్టులను ప్యాకేజీలను గిరిజనేతరలోకు ప్యాకేజీలు పంచుకుంటున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నుప నాగేశ్వరరావు, ములుగు జిల్లా కన్వీనర్ పరిష్క సతీష్, వెంకటాపురం మండల నాయకులు కృష్ణబాబు, తురస సంటి, చర్ల మండల సీనియర్ నాయకులు తుర్రం వెంకటేశ్వర్లు, నూప రమేష్, చర్ల మండల ఏటీప నాయకులు తోకల లక్ష్మీపతి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

మండల పరిధిలోని వివిధ ప్రాంతాలలో శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ఆదివారం ఏరువాక పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి ముందుగా రైతులకు విజయ తిలకం దిద్ది, శాలువాతో సత్కారం చేసి విజయ మాలలను మెడలో వేసి వేద ఆశీస్సులు అందించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య స్వామి మాట్లాడుతూ.. రైతే రాఊ అనే మాట నిజం కావాలని, రైతు లేకపోతే ఈ సృష్టిలో ఏ జీవికి మనుగడ ఉండదని చివరికి దైవం కూడా పస్తులే ఉండాల్సి వస్తుందని, అంత గొప్ప రైతుకి ప్రతి ఒక్కరూ సమాజంలో గౌరవ





మర్యాదలు ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నదని, స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు దాటినా కూడా చిరిగిన అంగీ, భుజాన మాసిన తువాల ఇదే రైతు ఆస్తులు, పుట్టెడు వడ్లు పండించినా పట్టెడన్నం కొరకు పాకులాడే పేదోడు ఈ రైతు అందుకే పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతు కళ్ళల్లో ఆనందం చూడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, రైతుని రాజులా చూడాలంటే ఇంకా ఎన్ని దశాబ్దాలు పడుతుందోనని అన్నారు. ప్రతి నిత్యం మనమందరం రైతులను కాపాడుకోవడానికి ప్రయత్నం చేయాలని, అవసరానికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అంతేకాకుండా ఇప్పటికే చాలా మంది తల్లిదండ్రులు వ్యవసాయంలో గిట్టుబాటు ధరలు లేక తమ బిడ్డలని వన్యవసాయానికి దూరంగా ఉంచుతూ, చిన్నా చితకా ఉద్యోగాలు కొరకు పట్నం పంపుతున్నారని, ఇలానే కొనసాగితే భవిష్యత్తులో రైతుని బొమ్మలలో తప్ప నిజంగా చూడలేమని, ఆరోజున ప్రతి ఒక్కరికి జీవితం యొక్క విలువలు తెలుస్తాయని అన్నారు. జై జవాన్, జై కిసాన్ అనే నినాదం నిజం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ రైతు యలమంచిలి వంశీ కృష్ణ, సంస్థ సభ్యులు శివ, పురుషోత్తం గుప్త, సతీష్, అనన్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో గాలి దుమారం

**-ఆంధ్రకేసరినగర్ గ్రామం వద్ద ప్రధాన రహదారిపూ నేలకొరిగిన భారీ వృక్షం**

**-సున్నంబట్టి గ్రామంలో ఇంటిపైకప్పులు ధ్వంసం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం మండలంలో ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా వచ్చిన గాలిదుమారానికి అనేక వృక్షాలు నేలకొరిగాయిన సున్నబట్టి గ్రామంలోని పలు ఇండ్ల పైకప్పులు ధ్వంసం అయ్యాయి. భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి ఆంధ్రకేసరి నగర్ గ్రామం వద్ద గాలి దుమారానికి భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో ప్రధాన రహదారిపై వెళ్ళే వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి. ప్రగళ్ళపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జుంజురి లక్ష్మీ చొరవ తీసుకుని జేసీబీ సహాయంతో వృక్షాన్ని తొలగించారు. దీంతో ప్రధాన రహదారిపై రాకపోకలు పునఃరుద్ధరణ అయ్యాయి. ఇదిలా ఉండగా గోదావరి నదీ పరివాహక గ్రామమైన సున్నంబట్టి గ్రామం వద్ద భారీగా వీచిన ఈదురుగాలులకు సున్నంబట్టిలోని పలు ఇండ్లపైకప్పులు ధ్వంసం అయ్యాయి. పెనుగొండ వెంకటనారాయణ, బత్తుల శంకరం, పాపారావులకు చెందిన ఇంటిపై కప్పున ఉన్న సిమెంట్ రేకులు పూర్తిగా లెగిసి పోయాయి. ఎంబటి సమ్మక్క, ఎంబడి భద్రమ్మ, గంపా రామయ్యలకు చెందిన గృహాలు ఇండ్లపైకప్పులు ధ్వంసం అయ్యి బీటలు బారాయి. సున్నంబట్టి గ్రామంలో గోదావరి నదిలో చేపల వేటకని వేసిన వలలు గాలి దుమారానికి ధ్వంసం అయ్యాయి. చేపల వేటకు వినియోగించే పడవలు ఒకదానికి ఒకటి గాలి దుమారానికి ఢీ కొని పడవలు ధ్వంసం అయ్యాయి. అకస్మాత్తుగా వచ్చిన ఈ గాలి దుమారానికి గోదావరి నదీపరివాహక ప్రాంత ప్రజలు భయబ్రాంతులకు గురయ్యారు.



## ఆనాటి జ్ఞాపకాలన్ని మధురాతి మధురం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని రంగనాయకుల గుట్ట మీద ఎస్ఆర్ఎస్ఎయుపి స్కూల్(గుట్ట మీద స్కూల్)లో 1979-85 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని పూర్వ విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఆదివారం జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు వారి గురువులను సగర్వంగా వేదికకు తీసుకువచ్చి సన్మానించుకొని, వారి ఆశీస్సులను తీసుకున్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనం చేసి, ప్రార్ధనాగీతంతో మొదలుపెట్టి, మరణించిన గురువులకు, విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులు తమ తమ పాత అనుభవాలను పంచుకొని, మధురానుభూతిని పొందారు. తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని పురస్కరించుకొని మెమొంటోలు, గిఫ్ట్‌లు పంచి, సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా ఆనందంగా గడిపారు. ఇందులో పూర్వ విద్యార్థులైన ఇంటూరి నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, తాండ్ర నరసింహారావులు పాల్గొన్నారు. పలివెల రవికుమార్ అధ్యక్షతన, అమరవాది పురుషోత్తమా చార్యులు, లంక శ్రీను, జంపన వేణుమాధవరాజు, టిఎస్వి.రమణ, షేక్ సిలార్, వైదేహి, శ్రీదేవి, పద్మజ పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో అద్భుత ఫలితాలు

## -మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా షీ టీమ్‌లు ఏర్పాటు
## -అత్యాధునిక వాహనాలు, మౌళిక సదుపాయాలు, సాంకేతికతతో పోలీసన వ్యవస్థ బలోపేతం
## -రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఫ్రెండ్లీ పోలీంగ్ విధానం విజయవంతంగా అమలు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు ప్రజలకు అందిస్తున్న సేవలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, యువతకు అవగాహన కార్యక్రమం నగరంలోని ఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీసు శాఖ పరిధిలో గతంలో ఉన్న పరిస్థితులకి, నేడు ఉన్న పరిస్థితులకి పొంతన లేదని, ప్రత్యేక్ష తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు



అద్భుత విజయం సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి శాంతిభద్రతల పరిరక్షణ మొదటి ప్రాధాన్యతగా గుర్తించిన ప్రభుత్వం పోలీసులకు వాహనాలు, మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతికతను అందిస్తూ బలోపేతం చేసిందని అన్నారు. మహిళలకు రక్షణ కోసం ప్రత్యేకంగా షీ టీంలను ఏర్పాటు చేశామని అన్నారు. పోలీసింగ్‌లో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజలతో సత్సంబంధాలు కలిగి నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నేరాలు జరిగితే త్వరితగతిన నేరస్తును అరెస్ట్ చేస్తున్నామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ అమలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ అధ్భుతమైన సేవలు అందిస్తున్నారని, నిరంతరం వచ్చే సవాళ్లను ఎదుర్కొంటూ 24 గంటలు అప్రమత్తతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఏ మూలన చిన్న సంఘటన జరిగిన సీసీ కెమెరాల ద్వారా కనిపెట్నిట పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఒక చిన్న ఆవాంఛనీయ సంఘటేనలు జరగకుండ పకడ్బందీ చర్యలను తీసుకుంటూ పోలీసుల ఆత్మగౌరవం పెరిగే విధంగా ప్రభుత్వం సహకారం అందించిందని అన్నారు. పటిష్ట శాంతిభద్రతల కారణంగా రాష్ట్రానికి కొత్త పెట్టుబడులతో పాటు, యువతకు ఉపాధి అవకా శాలు మెరుగువడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఏసీపీ అవినాష్ కుమార్, ఏసీపీ ప్రసన్నకుమార్, సిఐ శ్రీధర్ పాల్గొన్నారు.



# టైల్స్ రంగం కార్మికులు ఐఎఫ్‌టియులో చేరిక

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలో పనిచేస్తున్న టైల్స్ కార్మికులు భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) సంఘంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య, నగర అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం పట్టణంలో దాదాపు 500 మంది టైల్స్ రంగంలో పనిచేస్తున్నారని, వారందరూ ఆదివారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్టియు సంఘంలో చేరారని, కార్మిక హక్కుల కోసం ఐఎఫనఇటియు నిజాయితీగా పనిచేస్తుందని వారు హామీ ఇచ్చారు. టైల్స్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి భద్రత కూడిన చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక



వర్గం పోరాడాలని వారు కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మం నగర టైల్స్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు అనుబంధం) అధ్యక్షులు ఎండి గౌస్ పాషా, ఉపాధ్యక్షులు హైమద్ పాషా, ఎస్‌కే.యాకూబ్, ఎండి హలతప్, ప్రధాన కార్యదర్శిగా యు.నాగరాజు, సహాయ కార్యదర్శిగా సతీష్, సలీం, జలీల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షరీఫ్, కోశాధికారిగా అసిమ్ పాషా, మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

# 81వ వారానికి చేరిన మీకోసం మేమున్నాం సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల ప్రభాతవార్త:

మీకోసం మేమున్నాం సంస్థ నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 81వ వారం కార్యక్రమంలో భాగంగా రాసంశెట్టి కిరణ్మయి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల వితరణతో ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు చర్ల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. ఎండలు విపరీతంగా ఉండడంతో సంతకు వచ్చిన ఆదివాసీలు ఎంతో





ఆత్రంగా ఎదురు చూడడం చూస్తుంటే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలన్నట్లుగా ఉందని, గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఎంత చేసినా తక్కువేనని, ఈ మహా సంకల్పానికి చేయూతనిస్తున్న దాతలకు, ముందుండి నడిపిస్తున్న సంస్థ సభ్యులకు చైర్మన్ నీలి ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాత రాసంశెట్టి శ్రీనివాసరావు, పరిటాల రమణ, దొడ్డి తాతారావు, రమణారావు, బెండబోయిన సత్యనారాయణ, దొడ్డి సురిబాబు, వల్లెపు దుర్గా మల్లేష్, రంగు వెంకట్, సాయి, కంజిపాడు దేవా తదితరులు పాల్గొన్నారు.




# పోలీసు శాఖ ఆధ్వర్యంలో పాదయాత్ర ర్యాలీ

## -జెండా ఊపీ ప్రారంభించి ఏసీపీ రామోజీ రమేష్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ బ్యాండ్, పోలీస్ సిబ్బందితో పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. నగరంలోని పాత బస్ స్టాండ్‌లో ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. వైరా రోడ్డు మీదుగా పాత కలెక్టర్ నుండి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం పోలీస్ విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఏఎస్పీ అవినాశ్‌కుమార్, ఆర్ఐలు రవి, శ్రీశైలం, ట్రాఫిక్ సిఐ అశోక్‌కుమార్,



సిబ్బంది, హోంగార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# జూన్ 18న రాజీవ్‌గాంధీ నిర్వహించే ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనండి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

తెలంగాణ యువతను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ యువశక్తి మేల్కొలిపే దిశగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్ 2023కి స్ఫూర్తిగా జూన్ 18న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో నియోజకవర్గ యువతంతా పాల్గొనాలని, ఆదిశగా ఆన్లైన్ నమోదు ప్రక్రియ చేసే విధానాన్ని ఆదివారం బూర్గంపహాడ్ మండల ఉప్పసాక పంచాయతీ పరిధిలోని జిన్నగట్ట గ్రామంనందు పలువురు యువకులకు, స్థానిక ప్రజలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అండ్ మాజీ జడ్పిటిసి సభ్యులు బట్టా విజయ్ గాంధీ వివరించారు. ఈ కార్యక్రమంలో సోంపల్లి సర్పంచ్ తాటి వీరాంజనేయులు, మొరంపల్లి బంజర మాజీ సర్పంచ్ బొర్రా శ్రీను, ఉప్పసాక సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు బొర్రా సత్తి, కుంజా ప్రవీణ్‌కుమార్, ముర్రం రాంబాబు, స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలను అదుపుచేయడంలో అధునాతన టెక్నాలజీ



**రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక నేరాలను అదుపుచేయడంలో పోలీసులు అధునాతన టెక్నాలజీని ఉపయోగించి నేరాలను కట్టడి చేయడం జరుగుతుందని జనగామ రూరల్ సీఐ సంతోష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్ష దినోత్సవం సందర్భంగా ఎస్ఐ చాగర్ల రఘుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా జనగామ రూరల్ సీఐ సంతోష్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రమిస్తే నక్సలైట్ల సమస్య అవుతుందని ఆంధ్ర పాలకులు తెలంగాణ స్వరాష్ట్రాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం జరిగిందని అన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు గడిచినా కూడా ఎక్కడా కూడా నక్సలైట్ల సమస్య లేదని ఆయన అన్నారు. స్వరాష్ట్రం సాధించాక పోలీసు వ్యవస్థలో అనేక సమూలమైన మార్పులు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పోలీస్ వ్యవస్థ ప్రజల వద్దకు చేర్చేందుకే ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని తీసుకరావడం జరిగిందన్నారు. సమాజంలో మహిళలు తలెత్తుకొని తిరిగే విధంగా వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా షీ టీమ్ ప్రత్యేక మహిళ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సైబర్ మోసాలపట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండి ఆన్‌లైన్ మోసాల బారినపడకుండా 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతంలో ఎలాంటి సంఘటన జరిగినా బాధితులు 100డయల్‌కు కాల్ చేయగానే కొద్ది నిముషాల్లోనే పోలీసులు అక్కడికి చేరుకుని నేరస్తులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా గంజాయి తరలించే వారిపట్ల సంఘ విద్రోహ శక్తులపట్ల అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం మణికంఠ, జనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, ఉపసర్పంచ్ యాదరాములు, పోరెడ్డి రాఘవరెడ్డి, చీమలపాటి శ్రీనివాస్, షత్రాసి రాములు పాల్గొన్నారు.

## ఘనంగా సురక్షా దినోత్సవం



**లింగాలఘణపురం, జూన్ 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా నవాబుపేట గ్రామంలో పోలీస్‌వారి ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్‌కుమార్, మల్లేశ్, గోసుల శ్రీనివాస్, బూడిద శ్రీను, పయ్యముల గట్టయ్య, అక్కెం జంపయ్య, బొల్లంపల్లి మహేష్, పరుశరాములు రమేష్, మచ్చ వెంకటేశ్, వెల్డి అంజయ్య ప్రజలు, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత మా బాధ్యత



**చిల్పూర్, జూన్ 4 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో సర్పంచ్ ఏదునూరి రవీందర్ ఆధ్వర్యంలో ప్రజల భద్రత బాధ్యత గురించి ఆదివారం చిల్పూర్ మండల ఎస్ఐ వినయ్‌కుమార్ మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్నిచట్టాలు అమలులోకి వచ్చాయని, ప్రజలు ఎటువంటి ఆటంకానికి గురికావద్దని, అత్యవసర సమయంలో 100కి ఫోన్‌చేసిన వెంటనే అందుబాటులో ఉంటామని ఎస్ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు రచ్చ రవీందర్, ఉపసర్పంచ్ కంకటి రాజన్న, ఎంపీటీసీ కంకటి రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి



**పాలకుర్తి, జూన్ 4 ప్రభాతవార్త :** క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని జడ్పీటీసీ పి. శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండలంలోని చెన్నూరు గ్రామానికిచెందిన బాలబోయిన సందీప్ గోపాల్‌రావు సహకారంతో నెలరోజులుగా ఏర్పాటు చేసిన ఉచిత వేసవి సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఆయన అన్నారు. క్రీడాకారులు మంచి ప్రతిభ సాధించి మంచి అవకాశాలు సాధించాలని ఆయన అన్నారు. ఈ శిక్షణ శిబిరం నుంచి మే నెల 25, 26 తేదీలలో నిజామాబాద్‌లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ సెలక్షన్ ట్రైల్స్‌లో కొందరు క్రీడాకారులు పాల్గొన్నారు. శిక్షణ తీసుకున్న క్రీడాకారులు బాలబోయిన స్నైలిక అండర్ 13విభాగంలో జోదు మను శ్రీ అండర్ 11 విభాగంలో, అర్కల శ్రీసాయి అండర్ 11విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 5,6,7తేదీలలో ఏపీలోని అనంత పూర్‌లో జరిగే జాతీయ స్థాయి మినీ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలో పాల్గొనున్నారు. అనం తరం జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను కోచ్ బాలబోయిన సందీప్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్వతీ రాజేశ్వరరావు, ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, ఉపసర్పంచ్ ఉపేందర్, అబ్బాస్, నాసర్, దొంతమల్ల గణేష్, నరేష్, అంజయ్య, శ్రీనివాస్, యాకన్న సంతోష్, నరేష్, సాయి పాల్గొన్నారు.

## కన్నుల పండువగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

**జఫర్‌గడ్, జూన్ 4 ప్రభాతవార్త :** జఫర్‌గడ్ మండలకేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి గుట్ట సన్నిధిలోగల సీతారామచంద్రస్వామి ఆలయంలో కన్నుల పండువగా అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి తీర్థప్రసాదం, ఆరగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని వేదపండితుల మంత్రోత్సవాల మధ్య కళ్యాణాన్ని నిర్వహించారు. ఇట్టి కళ్యాణం తిలకించేందుకు గాను చుట్టుపక్కల గ్రామాలు, మండలాలనుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాదయాత్రకు వెంక



టాచార్యులు కృష్ణమాచార్యులు, శ్రీనివాసచార్యులు భక్తులు పాల్గొన్నారు.

## గుడిస్థలం కబ్జాపై పోలీసుల విచారణ



**రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని హన్మకొండ -హైదరాబాద్ జాతీయ రహదారి ఆనుకుని సర్వేనంబర్ 316లో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ గుడి స్థలాన్ని కొంతమంది కలిసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో జనగామ రూరల్ సీఐ సంతోష్, ఎస్ఐ రఘుపతితో కలిసి ఆదివారం మండలకేంద్రంలోని గుడివద్దకు చేరుకుని గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టారు. అనంతరం భూమి విక్రయించామని చెబుతున్న లింగాల జోగారెడ్డి వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను పరిశీలించారు. తదుపరి మిగతా ఆధారాలను సేకరించినందుకు విచారణ నిమిత్తం చిరు వానయపారులను సైతం పోలీసులు రమ్మని కోరడం జరిగింది. రిజిస్ట్రేషన్ పత్రాలను ఫోరెన్సిక్ కెన్సెంటర్‌కు పంపించిన అనంతరం దానిపై వచ్చిన ఆధారంగా మిగతా వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. అప్పటి వరకు వివాదాస్పద స్థలంలో ఎలాంటి కట్టడాలు చేపట్టరాదని పోలీసులు హెచ్చరించారు. ఈ విచారణలో జడ్పీటీసీ బొల్లం మణికంఠ, స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్, ఉపసర్పంచ్ యాదరాములు, ఎల్లమ్మ, ముత్తనయలమ్మ, టెంపుల్ సొసైటీ అధ్యక్షుడు పోరెడ్డి రాఘవరెడ్డి, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జనగామ కల్చరల్, జూన్ 4 ప్రభాతవార్త :** జనగామ జిల్లా కేంద్రంలోని ఓంసాయి గార్డెన్స్‌లో ఎన్ఎస్‌యుఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గతంలో జనగామలో విద్యారంగంలో విద్యార్థులకోసం పోరాటం చేసిన మిత్రులు చాలా రోజుల తరువాత అంతరు కలిసి ఒక వేదికగా ఏర్పాటు చేసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని గత అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎన్ఎస్‌యుఐలో గతంలో పనిచేసి వివిధ కారణాల వల్ల మృతిచెందిన మిత్రులను గుర్తు చేసుకుంటు వారి కుటుంబ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు కడార ప్రవీణ్‌కుమార్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, పత్తిరాజు, యూత్‌కాంగ్రెస్ నాయకులు బనుక శివరాజ్ యాదవ్, ధరావత్ రామకృష్ణ, పాముకుంట్ల మధు, బాలాజీ, మంజునాథ్, మిద్దెపాక సిద్దులు, కుమార్, బొక్కసంపత్‌కుమార్, ప్రజ్ఞాపురం శ్రీధర్, బోనాసి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు : రంగనాథ్



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు టీబీజీకేఎస్ ఇల్లెందు ఏరియా ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ తెలిపారు. ఇల్లెందు సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం ఉదయం పది గంటల నుంచి ప్రారంభం అవుతాయని తెలిపారు. సంబురాల్లో సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సంబురాలకు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు అధ్యక్షతన జరుగుతాయని, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వరరెడ్డి, తాతా మధు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా తొమ్మిది సంవత్సరాల సింగరేణి ప్రగతి నివేదిక, సింగరేణి స్టాల్స్ ప్రదర్శన, సావనీర్ ఆవిష్కరణ, ఉత్తమ కార్మికులకు సన్మానం, బహుమతుల ప్రధానం, డిపెండెంట్‌కు ఉద్యోగ నియామక పత్రాలు, గృహవడ్డీ రియంబర్స్ మెంట్ పత్రాలు, మెరిట్ స్కాలర్ షిప్ నగదు బహుమతులు, తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఎ ా ళ ్ ల డ ి ం చ ా ం ్ ు . ఉద్యోగులందరికీ స్వీట్స్ పంపిణీ ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యులు సౌకర్యార్థం పాత కాలనీ నుంచి జేకే, కేవోసీ కాలనీల నుంచి బస్సు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చక్కని రుచులతో భోజన ఏర్పాటు ఉంటుం దని, కార్యక్ర మానికి సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో పాల్గొన్న డాక్టర్ రవి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : కాంగ్రెస్ సీఎల్పి నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రవి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 79 రోజులుగా నిర్విరామంగా మండుటెండలో ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, మెరుగైన జీవనం రైతు రాజ్యం కోసం, ఇందిరమ్మ రాజ్యం రావడం ద్వారానే సాధ్యమని పాదయాత్ర చేస్తూ ప్రజల కష్టాలను తెలుసుకుంటున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ఆయనతో పాటు ఇల్లెందు ప్రాంత నాయకులు బాణాల శ్రీనివారావు, పసిక తిరుమల్, అరవిందస్వామి, పాషా, ఖాసీం, కృష్ణ, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ విజయోత్సవ వేడుకలు

నడిగూడెం, జూన్ 4 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయి విద్యుత్ విజయోత్సవ వేడుకలు నేడు కోదాడ పట్టణంలో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు హుజూర్‌నగర్ ట్రాన్స్‌కో డీఈఎన్. వెంకటకృష్ణయ్య తెలిపారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలోని అనంతగిరి, చిలు కూరు. మోతె, మునగాల, నడిగూడెం, కోదాడ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, విద్యుత్ వినియోగ దారులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అమరుల ఆశయాలు సాధించాలి



నడిగూడెం, జూన్ 4 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు కృష్ణసాగరపు రామారావు 4వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. నాయకులు ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కృష్ణసాగరపు వీరబాబు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోవింద్ మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలను సాధించాలన్నారు. ప్రజా ఉద్యమాల్లో రామారావు చురుకైన పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసు, సురేష్, వెంకటేష్, రంగమ్మ, సౌభాగ్యం, రామానుజమ్మ, పద్మ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జెఇఇ అడ్వాన్స్డ్ ప్రవేశ పరీక్ష



అనంతగిరి, జూన్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్డ్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎంవి శివప్రసాద్ తెలిపారు. ఉదయం పూట నిర్వహించిన పరీక్షకు 192 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 188 మంది హాజరు కాగా నలుగురు గైర్హాజరయ్యారు. అదే విధంగా మద్యాహ్నం నిర్వహించిన 192 మంది హాజరు కావాల్సి ఉండగా 189 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరైనట్లు తెలిపారు.

## అండర్‌బ్రిడ్జిని ఏరొకచోటకు మార్చాలి

కురవి, జూన్4, ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామంలో ఎల్‌సి 85గేటు వద్ద అండర్‌బ్రిడ్జి నిర్మాణం చేపడితే 100కుటుంబాల ఇండ్లు కోల్పోవడం జరుగుతుందని బ్రిడ్జిని వేరొకచోటకు మార్చడానికి అనువైన ప్రదేశం ఉందని దానికొరకు సర్వే చేయించి మార్పించాలని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవితను బాధితులు ఆదివారం కోరారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. వెంటనే ఎంపి సంబందిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, గుండ్రాతిమడుగు బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు గార్లపాటి భరద్వాజ్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను ఆదుకుంటాం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్4, ప్రభాతవార్త

కళాకారులను అన్నివిధాలుగా ఆదుకుంటామని, వారికి ఏ సమస్య వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని పంజాల పంక్షన్‌హాలులో సారిపల్లి కొండల్‌రావు ఫౌండేషన్ సౌజన్యంతో కళాకారులను సన్మానించి నగదు పురస్కారాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్వరలో కళాకారులకు కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 2018నుండి రమణచారి సూచన మేరకు సారిపల్లి కొండల్‌రావు ఏర్పాటు చేసిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో నెలకు లక్ష రూపాయల చొప్పున కళాకారులకు నగదు రూపంలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల నుండి ప్రతి నెల పది గ్రూపులకు సంబందించిన బుర్రకథ, చిరుతల రామాయణం, మహిళ బోనాల కోలాటం, చిరుతల భజన, బుడి బుడగకల తదితర కళాకారులను సన్మానించి నగదును పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, గంగుల శ్రీనివాస్, నాగేంద్రచారి, వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణు, హరిసింగ్‌నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ విజయోత్సవం

మహబూబాబాద్, జూన్4, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నేడు విద్యుత్ విజయోత్సవాన్ని నిర్వహించనున్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, విద్యుత్ వినియోగదారులు పట్టణంలోని స్థానిక బాలాజీ గార్డెన్‌లో నిర్వహించే ఉత్సవాల్లో పాల్గొనాలని వారు కోరారు.

## సీసీరోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిపి

కురవి, జూన్4, ప్రభాతవార్త

మండలంలోని నేరగ గ్రామ ప్రధాన రహదారి నుండి కాటమయ్య గుడివరకు సీసీరోడ్డు పనులను ప్రారంభించినట్లు ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్ తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలన్ని అభివృద్ధిపథంలో నడుస్తున్నాయన్నారు. ప్రతి గ్రామానికి తారురోడ్డు వేయించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా గౌడకులస్థులు ఎమ్మెల్యే, ఎంపిపిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటి ఛైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు రవినాయక్, ఉపసర్పంచ్ మామిడాల హేమంత్, గ్రామపార్టీ అధ్యక్షుడు మల్లెపాక మధు, నీలం నాగరాజు, కాంతయ్య, యాకయ్య, కొత్త నరేష్, సత్యమూర్తి, మేఘరాజు, సత్యం, రామూర్తి, యాలాద్రి, శ్రీకాంత్, నారాయణ, రమేష్, యాకయ్య, బుచ్చిరాములు, వెంకన్న, రమేష్, లింగన్న, వీరన్న, ఇరుగు నాగరాజు, సైదులు పాల్గొన్నారు.


## రైతులను సకాలంలో ఆదుకోవాలి




గుండాల, జూన్ 4 ప్రభాతవార్త :

వానాకాలం సీజన్ ప్రారంభం కానుండటంతో రైతులకు ఎరువులు, విత్తనాలు, సకాలంలో అందించి రైతులను ఆదుకోవాలని ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు బట్టు ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వ్యవసాయానికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు, బ్యాంకుల నుండి రుణసౌకర్యం సీజన్‌కు ముందే అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతులు కల్తీ ఎరువులు, విత్తనాల బారిన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కల్తీ ఎరువులు, విత్తినాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్పోరేట్ శక్తులకు పాలక ప్రభుత్వాలు బాసటగా నిలుస్తున్నాయని దేశానికి అన్నంపెట్టే రైతులకు అండగా నిలిచి అన్నివిదాలా ఆదుకోవాలని కోరారు. పోడు వ్యవపాయం చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందజేయాలని ఫారెస్ట్ అధికార్ల దాడులను నిరోధించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్, గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, రంగన్న, మంగన్న, కృష్ణ, లాలయ్య, ఊకె బాబు, జర్పుల కిషన్, పూనెం శ్రీను, లాలు, నర్సిమారావు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లిక్షేత్రంలో కృష్ణమూర్తి ప్రత్యేక పూజలు



దామరచర్ల జూన్ 4 ప్రభాతవార్త

మండలంలో ప్రసిద్ధి చెందిన వాడపల్లి సంగమ క్షేత్రంలో ఆదివారం ఏపి ప్రభుత్వ ఛీఫ్ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఆయన పుట్టినరోజు కావడంతో మహిమాన్వితమైన వాడపల్లి శివాలయం, లక్ష్మినరసింహస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఆయన రాక సందర్భంగా దామరచర్ల కాంగ్రెస్‌పార్టీమండల ప్రదాన కార్యదర్శి గాలం వెంకన్నయాదవ్, బిఆర్ఎస్ నాయకులు బుల్లెట్ ఆనంద్, లక్ష్మినారాయణ ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు.

# సమస్యల వలయంలో బడిబాట

### - సక్రమంగా అందని పాఠ్యపుస్తకాలు - సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత
### - ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గుచూపుతున్న విద్యార్థులు,తల్లిదండ్రులు

*దమ్మపేటరూరల్,జూన్ 4 ప్రభాతవార్త :*

వేలకు వేల జీతాలు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించి అందరికీ ఉచిత విద్య అందించాలన్నది, 100శాతం నిరక్షరాస్యతను అదిగమించాలన్నది విద్యాశాఖ ముఖ్య ఉద్దేశ్యం . ఈ క్రమంలో ప్రతి వేసవవి సెలవులు ముగింపు సమయంలో బడిబాట కార్యక్రమం ద్వారా డ్రాప్ అవుట్ విద్యార్థులను తిరిగి బడిబాట వైపు మళ్ళించడం, క్రొత్త విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆసక్తి కనబరిచేలా చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం.ఈ లక్ష్యాన్ని అధిగమించాలంటే ప్రభుత్వం ఎన్నో వసతులను కల్పించాల్సిన అవసరం ఉంది. సరైన వసతతి సౌకర్యాలు లేకనే విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కొనసాగిస్తున్నారన్నది అక్షరసత్యం. దీనిని అధిగమించడం కోసం ప్రభుత్వం చేస్తున్నదేమిటి...? అనేక సమస్యలతో విద్యావ్యవస్థ నేడు కొట్టుమిట్టాడుతుంది. సమయానికి పాఠ్యపుస్తకాలు రావు. యూనిఫాం దుస్తులు అందవు.భోధన సిబ్బంది సరిపడునంతగా ఉండరు. క్రీడా మైధానాల ఊసే కరువయ్యింది.వీటన్నింటిని పర్యవేక్షించడానికి పర్యవేక్షకులు నామమాత్రంగా తమవిధులను నిర్వహిస్తుంటారని ఆరోపణలు . వీటికి తోడుగా ప్రతి జిల్లా పరిషత్ పాఠశాలలో రెగ్యులర్ ప్రధానొపాధ్యాయుల కొరత, భవనాల కొరత. దానిలో మౌలిక వసతుల కొరత .ఇలా చెప్పుకుంటే ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతు న్నాయనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. వీటన్నింటిని అధిగమించాలన్నదే ప్రభుత్వ ముక్య ఉద్దేశ్యం. వీటికోసం మన ఊరు -మనబడి, వంటి సంక్షమ కార్యక్రమాన్ని చేపట్టి బడులను కొంతమేరకు నూతన సౌకర్యాలతో కళకళ



లాడేలా చర్యలు చేపట్టింది. వీటిలో ఎంతవరకు నిజరూపాన్ని దాల్చాయి...? ఎంతవరకు పనులు నాణ్యతా ప్రమాణాలతో ముందుకు సాగుతున్నాయనే అంశాలను పరిశీలించే నాధుడే కరువయ్యాడు. ఇదిలా ఉంటే కాంట్రాక్టు పనులను చేయడానికి ఏ ఒక్కరూ ముందుకు రాని పరిస్థితి కనిపిస్తుంది. టెండర్ వేసే సమయంలో ఉన్న మార్కెట్ రేట్లకు, తర్వాత పనులు చేసే నాటికి ఉన్న మార్కెట్ రేట్లలో వేలరూపాయల మేరకు వ్యత్యాసం ఉండటంతో కాంట్రాక్టుదారులు వెనక్కి తగ్గముఖం పడుతున్నారని తెలుస్తుంది. అందునా పనులు పూర్తి చేసిన సంవత్సరాలకు గానీ అట్టిబిల్లులు మంజూరు కావు. ఇందుకోసం ప్రైవేట్ వ్యక్తులనుండి తీసుకువచ్చిన అధికమొత్తానికి వడ్డీలు చెల్లించలేని పరిస్థితి కాంట్రాక్టులది.

**పాఠ్యపుస్తకాలు కొరత :.** విద్యాసంవత్సరం ప్రారంభం ఐన తర్వాతగానీ పుస్తకాలు అందవు. అవి కూడా కాంప్లెక్స్ పరిదిలోని అన్ని పాఠశాలలకు అందవు, వాటిని ప్రైవేట్ వాహనాలద్వారా ట్రాన్స్‌పోర్టు చేయించుకోవాలి. అందుకు సంబందించిన ఖర్చులు ఉపాధ్యాయులే భరించాల్సి వస్తుందని కొన్ని ఉపాధ్యాయ సంఘాల ఆవేధన.భోధనా పుస్తకాలతో సహా నోట్ పుస్తకాలు కూడా సరఫరా చేస్తే ఏజెన్సీలోని విద్యార్థులు మరొక వైపు చూడరనేది వారి అభిప్రాయం.

**యూనిఫాం దుస్తులు :.** . ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలను ప్రభుత్వం అందిస్తుంది. బాగానే ఉంది ,కానీ వాటిని కుట్టించడానికి టైలర్ కు ఇచ్చేది మాత్రం జతకు 50రూపాయలు, అంటే రెండు జతలకు 100 రూపాయలు. గిట్టుబాటు ధరలు లేక టైలర్స్ ఎవరూ ముందుకు రావడం లేదు. అదీకూడా సంవత్సరం ఐన తర్వాత బిల్లులు ఇస్తుంటారని టైలర్స్ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

మార్కెట్ రేట్ ప్రకారం జతకు కనీసం 150రూపాయలు ఇవ్వాల్సి ఉంది. ఈ విధంగా శ్రమదోపిడి చేస్తున్నారని ఆవేధన చెందారు.

**సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత** జిల్లా పరిషత్ పాఠశాలలు మండలంలో 8 వరకు ఉన్నాయి. వీటిలో 10వతరగతి విద్యార్థులకు సోషల్, సబ్జెక్టు సైన్స్ భోధించడానికి నిపుణులైన ఉపాధ్యాయుల కొరత ఉంది. డియస్సీ ప్రకటించి క్రొత్త ఉద్యోగాలు ఇవ్వరు. ఖాళీలను భర్తీ చేయరు. గత విద్యాసంవత్సరంలో దగ్గరలో ఉన్న పియస్ లనుండి తాత్కాలికంగా ఉపాధ్యాయులను చివరి రోజుల్లో ఎటాచ్ చేశారు. ఐనా 10వతరగతి వారికి పియస్ ఉపాధ్యాయులు ఏమి చెప్పగలరని సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

**రెగ్యులర్ ఉపాధ్యాయుల కొరత :.** జిల్లా పరిషత్ పాఠశాలలకు రెగ్యులర్ గా ప్రధాన ఉపాధ్యాయులు లేరు. మండల విద్యాశాఖాధికారి కూడా ఇన్‌చార్జి విధులే నిర్వహిస్తున్నారు. విద్యాశాఖలో ఎవరి పని వారు చేసుకోవడమే అతికష్టమైన పని. అటువంటిది ఇన్‌చార్జిల వ్యవస్థలో ఎంతవరకు వారి విధులకు న్యాయం చేస్తున్నారో ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది.

ఇన్ని సమస్యలతో బడి బాట సఫలీకృతం అవుతుందా...? లేదా...? విజ్ఞులైన ఉపాధ్యాయ మేధావులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఒక్కసారి ఆలోచించాలి మరి.




## నేడు విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం

## హాజరు కానున్న ఎమ్మెల్యే మెచ్చా

*అశ్వారావుపేట రూరల్, జూన్ 4 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు(సోమవారం) మండల కేంద్రం అశ్వారావుపేటలో నియోజకవర్గస్థాయి విద్యుత్ విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. స్థానిక గిరిజన భవన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపిపిలు, జెడ్పీటీసిలు హాజరు కానున్నన్నట్లు మండల పార్టీ పేర్కొంది. ఉదయం 9.30కి ప్రారంభమయ్యే విద్యుత్ విజయోత్సవ వేడుకలో రైతులు, వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్‌లు ప్రారంభం

*దమ్మపేట, జూన్ 4 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని దుర్గంగొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్‌లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 3వ తరగతి నుండి 9వ తరగతి వరకూ ఇంగ్లీష్ మీడియం, 10వ తరగతి తెలుగు మీడియం అడ్మిషన్‌లు ప్రారంభించడం జరిగిందని కావున విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు. అడ్మిషన్‌లు పొందే విద్యార్థులకు ఉచిత దుస్తులు, ఉచిత భోజనం, డిజిటల్ ఎడ్యుకేషన్ ఉచిత విద్యను అందించడం జరుగుతుందని కావున తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

## పౌర్ణమి వ్రతాలు



*దమ్మపేట రూరల్ జూన్ 4, ప్రభాతవార్త :*

లోక కళ్యాణార్థం స్థానిక శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణం లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. ఆలయకమిటీ సభ్యులు పసుమర్తి సత్యనారాయణ దంపతులు ఈ వ్రతాలను ఆచరించినట్లు ప్రముఖ వేదపండితులు బ్రహ్మశ్రీ కామవరపు విజయమారుతీ శర్మ తెలిపారు. ఆదివారం పౌర్ణమి తిధినాడు సత్యనిష్ట గల వ్రతాన్ని ఆచరించడం వలన అన్ని శుభఫలితాలను పొందుతారని శాస్త్రాలు వెల్లడిస్తున్నాయని శర్మ అన్నారు. ఇట్టి వ్రతాన్ని ఎవరి స్వగృహంలో వారే చేసుకోవచ్చునని, లేదంటే దగ్గరలో ఉన్న దేవాలయాలలో ఆచరించవచ్చునని స్పష్టం చేశారు. పౌర్ణమి తిధి నాడు వ్రతాన్ని ఆచరించని పక్షంలో కనీసం వ్రతకథలు విన్నా, అక్షింతలు శిరస్సు పై బ్రాహ్మణోత్తములచే వేయించుకున్నా సర్వదోషాలు తొలగిపోతాయన్నారు. వ్రత ఆచరణ చేసిన ఆలయకమిటీ భక్తులకు విజయమారుతీశర్మ నూతన వస్త్రాలను అందించారు. పసుమర్తి సత్యనారాయణ రాధికా దంపతులు పాల్గొన్నారు.

## సాతానిగూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా కీసర నర్సింహారెడ్డి

*కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలందరూ ఆదివారం సమావేశమై ఏకగ్రీవంగా కమిటీని ఎన్నిక చేశారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా కీసర నర్సింహారెడ్డి,ఉపాధ్యక్షులుగా భూక్యా రాజేష్, కార్యదర్శిగా బాదావత్ బాబు, సహాయ కార్యదర్శిగా ఎస్‌కె మమ్ముసయెబు, కార్యవర్గ సభ్యులుగా 8మందిని ఎన్నుకొన్నారు.ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఇనపనూరి సుందర్‌రావు, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా భూక్యా కిరణ్, బీసీ సెల్ అధ్యక్షులుగా బోయిన శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులుగా ఎస్‌కె నాగుల్‌మీరా, మైనార్టీ అధ్యక్షులుగా షేక్ రియాజ్‌లు ఎన్నిక అయ్యారు.అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీ సభ్యులను మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి అభినందించారు.కమిటీ




సభ్యులు పార్టీ కోసం అరమరికలు లేకుండా పటిష్టంగా పనిచేసి బూతు స్థాయి నుండి కార్యకర్తలకు పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాల గురించి వివరించి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్రంలో అధికారం చేపట్టడానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పింజరమడుగు ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు సంద్ర వెంకటయ్య, సూర నాగేశ్వరరావు, భూక్యా నాగేశ్వరరావు, ఎస్‌కె యాకూబ్ పాషా, బి.రామకృష్ణ, కె.రామకృష్ణ, కె.ప్రవీణ్, భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ అర్చకసంఘ దిగ్గజం

## కొంకపాక వెంకటేశ్వరశర్మ మృతి

*మేళ్ళచెరువు జూన్ 4 ప్రభాతవార్త*

రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘ, అర్చక సంఘ దిగ్గజం, మేళ్ళచెరువు సాయిబాబా ఆలయ వ్యవస్థాపక చైర్మన్,వెంకటేశ్వర గోశాల చైర్మన్, శ్రీస్వయంభు శంభులింగేశ్వర ఆలయ విశ్రాంత ప్రధాన అర్చకులు, మేళ్ళచెరువులో మాట్లాడే దేవుడిగా మంచి పేరున్న పురోహితులు కొంకపాక వెంకటేశ్వరశర్మ (76) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. రాష్ట్ర, జిల్లా, ప్రజాప్రతి నిధులు, అధికారు లు, బ్రాహ్మణ అర్చక సంఘాల పెద్దలు వెంకటేశ్వ రశర్మ మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. సోమవారం ఉదయం నుండి భారీ స్థాయిలో వెంకటేశ్వరశర్మ అంతిమయాత్ర అంత్యక్రియలకుఏర్పాట్లు చేస్తున్నారు. మేళ్ళచెరువులో గల 6వేల కుటుంబాలలో మంచి పేరున్న వెంకటేశ్వరశర్మ మృతి చెందటంతో గ్రామ ప్రజలంతా కంట నీరు పెడుతూ దుఃఖ



# బాధిత కుటుంబానికి లక్షా యాభైవేలు వితరణ

## -మేమున్నాం.. పూర్వ విద్యార్థుల చేయూత

కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 4

నేడు సమాజంలో ఎంతో మంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ వైద్యఖర్చుల కోసం పైకం లేక దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. పూర్వపు విద్యార్థులు సంఘటితమై ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్న తరుణంలో ఓ బాధిత కుటుంబం ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులకు చలించి ఆ క్షణంలో తీసుకున్న నిర్ణయం మేరకు బాధిత కుటుంబానికి ఆదివారం స్థానిక జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో లక్షా యాభైవేల రూపాయలు నగదు అందజేసి ఆ కుటుంబానికి మేము అండగా ఉన్నామని భరోసా కల్పించారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి..



కారేపల్లిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92 సంవత్సరం పదోతరగతి పూర్వవిద్యార్థులు తమ చిన్ననాటి మిత్రుడైన కారేపల్లికి చెందిన ఖలీలుల్లాఖాన్ సతీమణి అనారోగ్యానికి గురికావడంతో వైద్య ఖర్చుల కోసం కుటుంబం పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. స్నేహితులంతా ఐక్యమై లక్షా యాబవైల రూపాయలను జమచేసి సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులు ఎండి బాబు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేసారు. ఈ సందర్భంగా ఎండి బాబు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా బలపడుతున్న వ్యక్తులు తమకున్న దానిలో కొంతమేర ఇతరులకు సహాయం అందజేయడం అవసరం అన్నారు. విద్యార్థులు చేస్తున్న ఈ సహాయం ఎంతో మందికి స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు. గురువులు, బోధించిన అంశాలను పునాదులుగా చేసుకుని తమ వంతు సహకారాన్ని ఇతరులకు అందజేయాలనే నిర్ణయించుకున ్న సరకల్పం గొప్పదని కొనియాడారు. నేడు బాధిత కుటుంబం భర్త, బార్య, అనారోగ్యానికి గురై పడుతున్న ఇబ్బందులను అవగాహన చేసుకుని చేస్తున్న ఆర్థిక సహాయం ఎంతో మందికి మార్గదర్శకంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండి జాకీర్ బాబా, మతిన్, తొగర రమేష్, ఒరుగంటి రంగనాథ , శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




## వార్షికోత్సవ కరపత్రికను ఆవిష్కరించిన ఆలయ కమిటి



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 4

సింగరేణి మండలం పెద్దమ్మతల్లి దేవాలయంలో ఈనెల 14 నుండి 18వరకు జరిగే 6వ వార్షికోత్సవ కరపత్రికను ఆదివారం ఆలయ కమిటి సభ్యులు,గ్రామస్తులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటి నిర్వాహకులు మండెపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రతి ఏడాది నిర్విరామంగా ఆధా య్మిక కార్యక్రమాలను కమిటి సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పూజా కార్యక్రమాల నిర వ్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దాతలు భక్తుల సహకారంతో ఆలయం నిర్మాణం పూర్తి చేసుకుని 6వ ఏడాదిలోకి వెళుతున్న క్రమంలో జూన్ 14 నుండి 18వరకు వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచి రమేష్,రాములు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో మమేకమైన పోలీసు శాఖ

కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 4

నేటి సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీసు శాఖ ప్రజలతో మమేకమై పనిచేస్తుందని కారేపల్లి ఎస్ఐ పి రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో బాగంగా ఆదివారం సురక్షా దినంలో భాగంగా ఎర్రబోడు గ్రామంలో పోలీసుశాఖ అందిస్తున్న సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎర్రబోడు సర్పంచ్ కురసం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు పోలీసులు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసులో బాగంగా సమస్యలను అవగాహన చేసుకుని పోలీసు శాఖ తమ విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. సమాజ సేవలో పోలీసుల పాత్ర కీలకమైనదని ప్రజలు ప్రతి నిత్యం సహకరించాలని కోరారు. ప్రజల నుండి వచ్చే పిర్యాదుల మేరకు సమగ్రంగా విచారణ జరిపి చట్టాలకు అనుగుణంగా తమ బాధ్యతలను నిర్వర్తిసు ్తన్నామన్నారు గ్రామాల్లో ఏవైనా సంఘటనలు జరిగితే పోలీసు శాఖకు సమాచారం అందివ్వాలని కోరారు. అదేవిదంగా 5నుండి లోక్ అదాలత్‌లో బాగంగా కేసులు ఉన్న వ్యక్తులు రాజీ చేసుకునే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. మండలంలోని అన్ని పంచాయతీల ప్రజలు మీ ప్రాంతంలో కేసులు నమోదు కాబడిన వ్యక్తులు రాజీపడదలచుకున ్న వ్యక్తులు ఖమ్మం కోర్టుకు 5న హాజరుకావచ్చున్నారు. ఈ కార య్రక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి ఆటో యూనియన్ చేయూత



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 4

సింగరేణి మండలం చీమలపాడు గ్యాస్ పేలుడు ఘటనలో ఒక కాలు కోల్పోయి చికిత్స పొందుతున్న ఆటో డ్రైవర్ ఆంగోతు రవికుమార్‌కు తెలంగాణ ఆటో వర్కర్స్ అండ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం రూ. 10,700లను అందజేసారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ప్రబాకర్ మాట్లాడుతూ జరిగిన ఘటన దురదృష్టకరమని రవికుమార త్వరగా కోలుకుని మాలో ఒకరిగా ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబానికి ఆటో యూనియన్ బాసటగా నిలస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ పరిసి ్తతిని అవగాహన చేసుకుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని యూనియన్ తరుపున కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుగులోతు రవినాయక్, బి పెంటయ్య, గుగులోతు భాస్కర్, డి బాస్కర్, నరసింహ, షఫీ, జావీద్, టైసన్, చింతల శ్రీను, కిషన్ వెంకన్న, వినోద్, గణేష్, బాబూరావు, వాసు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# యువతే సమాజానికి వెన్నుముక

## సత్ ప్రవర్తన కలిగి ముందుకు సాగాలి....

## ఆధ్యాత్మికత జీవనాన్ని అలవర్చుకోవాలి....

కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో అహ్మదియ్య ముస్లీం జమాత్ ఆధ్వర్యంలో ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల యువకుల వార్షిక సమావేశం ఆదివారం నిర్వహించారు.ఉదయం ప్రత్యేక ప్రార్థనతో ప్రారంభమైంది.యువకులకు, బాలురకు విద్యా,క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో వక్తలు జిల్లా అధ్యక్షులు షేక్ హుస్సేన్, జిల్లా ఇన్‌చార్జి ఫహీముద్దిన్, యూత్ అధ్యక్షులు మొహ్మద్ హుస్సేన్‌లు మాట్లాడుతూ.... యువత నేటి సమాజానికి



వెన్నముక లాంటి వారని ఆహ్మదియ్య యువకులు మంచి నైతిక లక్షణాలు అలవర్చుకొని సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని హితువు పలికారు.అదే విధంగా వారి ద్వితీయ ఖలీఫా హజ్రత్ మిర్జా బషీరుద్దిన్ మొహ్మద్ అహ్మద్ తెలిపారు.వయోజనులు అల్లాహ సహాయకులు అని, వారు ధర్మ పురోగతి కొరకు ఉత్తమ సలహాలు ఇస్తూ ఉండాలని హితువు పలికారు.ఇస్లాం అంటే శాంతికి మారు పేరుని అందు నిమిత్తం నేడు ఈ అహ్మదియ్య జమాత్ ప్రపంచ వ్యాప్తంగా సమాజ శాంతి మానవత్వం, సోదర భావం గురించి కృషి చేయుచున్నది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం, నల్గొండ అధ్యక్షులు షేక్ హుస్సేన్, ఇన్‌చార్జీ ఫహీముద్దిన్, జిల్లా వయోజనులు అధ్యక్షుడు షేక్ మహబూబ్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జీ మొహ్మద్ అక్బర్, స్థానిక గ్రామ అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరాసాబ్, స్థానిక జయూమ్ మొహ్మద్, పలు గ్రామాల వయోజనులు, మౌల్విసాహెబ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్ బంజరలో క్రీడా పోటీలు

కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్‌బంజర గ్రామంలో అహ్మదియ ముస్లీం జమాత్ ఆధ్వర్యంలో వయోజనుల (అనారుల్లాహే) వార్షిక జిల్లా సమావేశం ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉమ్మడి స్థాయిలో ఆదివారం నిర్వహించారు.ఉదయం ప్రత్యేక ప్రార్ధనలతో ప్రారంభం అయినది.వృద్దులకు మనో వికాసంకు విద్యా క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో వక్తలు వయోజనుల జాతీయ ప్రతినిధి హమీద్‌ఘోరీ, తెలంగాణ ప్రచార కార్యదర్శి షబ్బీర్ అహ్మద్ యాకూబ్ మాట్లాడుతూ.... వయోజనులు సమాజంకు మార్గదర్శులు అని వారు రాబోయే తరాల వారికి ఉత్తమ ఆదర్శంగా నిలవాలని ఆరాధనలలో యువకులకు పిల్లలకు సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని హితవు పలికారు.అదే విధంగా వారి ద్వితీయ ఖలీఈఫా హజ్రత్ మిర్జా బషీరుద్దిన్ మొహ్మద్ అహ్మద్ తెలిపారు.వయోజనులు అల్లాహ సహాయకులు అని వారు ధర్మ పురోగతి కొరకు ఉత్తమ సలహాలు ఇస్తూ ఉండాలని హితవు పలికారు.అదే విధంగా ఇస్లాం అంటే శాంతికి మారు పేరుని అందు గురించే నేడు ఈ అహ్మదియ్య జమాత్ ప్రపంచ వ్యాప్తంగా సమాజ శాంతి మానవత్వం, సోదర భావం గురించి కృషి చేయుచున్నది అని



తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం, నల్గొండ అధ్యక్షులు షేక్ హుస్సేన్, ఇన్‌చార్జీ ఫహీముద్దిన్, జిల్లా వయోజనులు అధ్యక్షుడు షేక్ మహబూబ్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జీ మొహ్మద్ అక్బర్, స్థానిక గ్రామ అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరాసాబ్, స్థానిక జయూమ్ మొహ్మద్, పలు గ్రామాల వయోజనులు మౌల్విసాహెబ్‌లు తదితరులు పాల్గొన్నారు.






# శాంతి భద్రతల విషయంలో పోలీసుల పాత్ర అమోఘం

## పోలీసు సురక్ష దినోత్సవంలో ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత శాంతి భద్రతల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని ఈ శాంతి భద్రతలు నివారించడంలో పోలీసుల పాత్ర అమోఘమని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మూడవ రోజైన ఆదివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా రాష్ట్ర అవతరణ ఏర్పడడానికి పోరాడి అమరులైన వీరులకు, ఒడిస్సా రాష్ట్రంలో ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో చనిపోయిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, కల్లూరి ఏసీపీ బొజ్జ రామానుజం, గంగారం గిరిజన బెటాలియన్ కమాండెంట్ ఎస్కే జమీల్‌పాషాలు నివాళులు అర్పించారు. అనంతరం సత్తుపల్లి జేవీఆర్ కళాశాలలో మైదానంలో జరిగిన సురక్ష దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ .. గ్రామాలలో శాంతి భద్రతలు కాపాడడంలో మరియు ప్రజలతో స్నేహపూర్వక భావంతో వ్యవహరించే తీరును ప్రభుత్వం ఈ సురక్ష దినోత్సవం సందర్భంగా ప్రజలకు వివరించి తలపెట్టినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ కెమెరాలను రూ.10లక్షలు సింగరేణి నిధులతో, రూ.10లక్షలు తన నిధులతో ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. అనంతరం కాలేజీ గ్రౌండ్ దగ్గరి నుండి పోలీసు పెట్రోలింగ్ కారులు, బ్లూ కోల్ట్స్ వాహనాలు, ఫైర్ సర్వీసు వాహనాలు ఎమ్మెల్యే సండ్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ సత్తుపల్లి పట్టణం నుండి గంగారం, గిరిజన బెటాలియన్ వరకు పోలీసులు, ఫైర్ సిబ్బంది, బెటాలియన్, సిబ్బంది మోటార్ సైకిల్ ర్యాలీతో పెద్ద ఎత్తున నిర్వహించగా ర్యాలీకి అగ్రభాగాన సండ్ర వెంకటవీరయ్య, కల్లూరి ఏసీపీ బొజ్జ రామానుజం, కమాండెంట్ ఎస్కే జమీల్‌పాషా, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరి ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు

ఉండగా ఈ ర్యాలీ కొనసాగింది. అంబేద్కర్ విగ్రహం వద్ద ఫైర్ సిబ్బంది చేసిన విన్యాసాలు పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్, టౌన్ సీఐలు టి.కరుణాకర్, హెచ్.అనుక్ ఫైర్ ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సైలు బి.రాము, సురేష్, రవి, పోలీసు సిబ్బంది, బెటాలియన్ సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.





## ఏరువాకను ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి, జూన్ 04, ప్రభాతవార్త : మండల పరిధిలోని లింగగూడెం గ్రామంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం స్వయంగా నాగలి పట్టి దుక్కి దున్ని ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎద్దుకు పూజ చేసి, నాగలితో పొలం దున్నారు. ఏరువాక పున్నమి ప్రతి సంవత్సరం జ్యేష్ఠ పూర్ణిమ నాడు రైతులందరూ ఈ పండుగను జరుపుకుంటారని, ఏరు అంటే ఎడ్లను కట్టి దున్నడానికి సిద్ధపరచిన నాగలి అని, ఏరువాక అంటే దుక్కి ప్రారంభ దినం అని ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న కిట్స్ కళాశాల విద్యార్థినిలు



కోదాడ టౌన్, జూన్ 4 ప్రభాతవార్త : స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సురక్షా దినోత్సవ ర్యాలీలో పాల్గొన్నట్లు కళాశాల చైర్మన్ నీలా సత్య నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినిలను మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నర్సింహారావు, సంపత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రైతులకు ఘన సన్మానం

మునగాల, జూన్ 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని గ్రామానికి చెందిన రైతులను ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భూమి, పంట, పశువులను మొక్కడం భారతీయ సంస్కృతి సంప్రదాయమని తనలోని సారాన్ని ధాన్యంగా మార్చి భూమాత మనకు అందిస్తుందని ఆ సారాన్ని ఆహారంగా మార్చేందుకు మనిషి చేసే పవిత్ర యజ్ఞమే వ్యవసాయం అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. ప్రకృతి విపత్తులకు అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వాలు కేవలం ఆర్థిక సహాయాన్ని ప్రకటనలకు మాత్రమే పరిమితం చేయకుండా విపత్తు జరిగిన వెంటనే ఆర్థిక సహాయం అందించాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించాలన్నారు. అదే విధంగా 55 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు నెలకు ఐదు వేల రూపాయలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మ చిన్న వెంకన్న, మంద వెంకటేశ్వర్లు, బొమ్మ శ్రీనివాస్, వీరబోయిన వెంకన్న, మీసాల మైసయ్య, గ్రామస్తులు, మహిళా రైతు గడ్డం గోవిందమ్మ, దేవాలయ మెంబర్ వేల్పుగొండ నాగయ్య, వీరబోయిన అక్కులు, మీసాల కోటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోదాడ రూరల్, జూన్ 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని గణపవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1992-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు దాదాపు 26 సంవత్సరాల తరువాత కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు వివిధ హోదాల్లో పనిచేస్తున్నటువంటి అలనాటి విద్యార్థులతో ఎంతో ఆప్యాయంగా పలుకరించుకున్నారు. సుమారు 26 ఏళ్ల తరువాత స్నేహితులంతా ఒకే చోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా, ఇలాంటి సమ్మేళనాల ద్వారా విద్యార్థి దశలో దూరమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటి తమ గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాదరావు, లక్ష్మీనారాయణ, పూర్వ విద్యార్థులు మౌలానా, భూపతిరెడ్డి, నాగిరెడ్డి, సాగర్‌రెడ్డి, ప్రశాంతి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం, జూన్ 4 ప్రభాతవార్త : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక కూలీల సమస్యలను పరిష్కరించాలని మండల సిపిఐ కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. ఈ నెల 5న సమస్యల పరిష్కారానికై కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వ హించే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సంవత్సరానికి పని దినాలు 100 నుండి 200లకు పెంచాలని, రోజు వారీ వేతనం రూ. 600 చెల్లించాలని ఆయన కోరారు. పనుల వద్ద సౌకర్యాలు కల్పించడం లేదనా న్నారు. సమస్యల సాధనకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## సుమన్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

సూర్యాపేట టౌన్, జూన్ 4 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుండి పాత మార్కెట్ వరకు సురక్షా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మండు టెండలో సైతం ఈ ర్యాలీలో పాల్గొన్న వారికి ఉపశమనం కొరకు సుమన్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ, చల్లటి మంచి నీరు పంపిణీ చేశారు. సుమారు 3 వేల మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమన్ యువసేన జిల్లా అధ్యక్షుడు గుండా వెంకన్న మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా సుమన్ యువసేన ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీర్చుటకు మజ్జిగ, మంచి నీరు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సురక్షా దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గాంధీ చౌరస్తా వద్ద మంచి నీరు, మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు గోపారపు రాజు, బొల్లం సురేష్, గుడిపాటి రమేష్, పబ్బా ప్రకాష్, చందా రాజశేఖర్, యాట సతీష్, కర్నాటి రంగయ్య, మొరిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సురక్ష దినోత్సవం

**ముదిగొండ, జూన్ 4, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీస్ సురక్ష దినోత్సవాన్ని ముదిగొండ ఎస్సై నరేష్ అధ్యక్షతన వీఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఖమ్మం గ్రామీణ సీఐ రాజిరెడ్డి, ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ రాజిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9వసంతాలు పూర్తి చేసుకుని 10వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ 9సంవత్సరాలలో పోలీస్ వ్యవస్థలో చాలా గుణాత్మకమైన మార్పులు జరిగాయని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజల రక్షణ కోసం ప్రభుత్వం మహిళా భద్రతకి ప్రత్యేకంగా, డైల్ 100ను ఏర్పాటు చేసింది. ప్రజల రక్షణ కోసం శాంతి భద్రతలకు ప్రాధాన్యతను ఇస్తూ




పోలీసులు పని చేస్తున్నారు. సమాజంలో జరిగే నేరాలు దొంగతనాలు ఇస్తూ పోలీసులు పనిచేస్తున్నారు. సమాజంలో జరిగే నేరాలు దాతల సహాయంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామాలలో జరిగే అనుకోని సంఘటనలు శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సమాచారం అందించి ప్రజలు సహకరించాలని రాష్ట్రంలో 9సంవత్సరాలుగా పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియపరచడానికే పోలీసు రక్ష కార్యక్రమాన్ని ఆయన అన్నారు. ఈ కార్యక్రంమలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, బంక మల్లయ్య, మండల ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న పంటల సాగుకు శ్రీకారం

**- సిరులు కురిపిస్తున్న డ్రాగన్ ఫ్రూట్ - పల్లె సీమలకు సైతం విస్తరించిన వైనం**

**- వ్యవసాయాన్ని పండగలా చేసుకుంటున్న రైతన్న**

**- అత్యాధునిక పద్ధతిలో సేద్యం చేస్తున్న ప్రొఫెసర్, డాక్టర్ పారుపల్లి శ్రీనివాస్ (శ్రీశ్రీ)**

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 4 ప్రభాతవార్త**
ఒకప్పుడు వ్యవసాయం అంటే దండగ అనే చెప్పేవారు అందరు ..కానీ ఆధునిక పద్ధతులు, సరికొత్తపంటల సేద్య ంతో వ్యవసాయాన్ని పండగలా మారుస్తున్నారు కొందరు ఆదర్శ రైతులు. సంప్రదాయ పంటలకు భిన్నంగా కొత్త రకం సాగు పద్ధతులతో కాసులు కురిపిస్తున్నారు. సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన రైతు, ఆ ంగ్ల ప్రొఫెసర్, డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు ఈ కోవలోకే వస్తారు. ఇప్పటికే సేంద్రియ పద్ధతుల్లో మామిడిని పండిస్తున్న ఆయన ఇటీవల డ్రాగన్ ఫ్రూట్ సాగుకు పూనుకున్నారు. తన వ్యవసాయక్షేత్రం లోనే నాలుగు ఎకరాలలో ఎకరానికి 5,500ల మొక్కల చొప్పున 22 వేల మొక్కలను నాటడం జరిగిందన్నారు.ఎకరాకు సుమారు రూ.15లక్షల ఆదాయాన్ని ఇస్తూ సిరుల పంటగా పేరున్న ఈ చైనా ఫ్రూట్‌కు సాగు చేసే పద్ధ తులు, అవసరమైన వనరుల గురించి పలు వివరాలను ఆయన పంచుకున్నారు.

**మొక క్కల ఎంపికే కీలకం...**దిగుబడి అధికంగా రావడంతోపాటు మార్కెట్‌లో మంచి ధరపలకాలంటే పంట నాణ్యత చాలా ముఖ్య ం. ఈ నేపథ్యంలో సాగు చేసేందుకు నాణ్యమైన ఎక్కువ దిగుబడిని ఇచే ్చ మొక్కల ఎంపిక కీలకం. అలాంటి డ్రాగన్ ఫ్రూట్‌మొక్కల కోసం కేరళ, పశ్చిమబెంగాల్, గుజరాత్, మహారాష్ట్రలాంటి పలు ప్రాంతాలలో సుమారు 150 క్షేత్రాలలోడాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు పర్యటించారు. తద్వారా మంచి దిగుబడిని ఇచ్చే రకాలను ఎంచుకున్నారు. ప్రస్తుతం ఆయన తైవాన్ పింక్, సియాన్ రెడ్, మొరాకెల్ రెడ్, అమెరికన్ బ్యూటీ, ఆసిన్ వైట్, రాయల్ రెడ్, ఇజ్రాయిల్ ఎల్లో రకాలకు చెందిన డ్రాగన్ ఫ్రూట్‌ను నాలుగు ఎకరాలలో సాగు చేస్తున్నారు.

**మొక్కలు నాటేందుకు రెండు పద్ధతులు...**
డ్రాగన్ ఫ్రూట్ మొక్కలను నాటేందుకు పోల్స్ నిర్మాణం అవసరం. ప్రత్యేకంగా తయారు



చేయించిన 10 అడుగులపోల్స్‌ను ఇందుకు ఉపయోగించాల్సి ఉంటుంది. పోల్స్ మధ్య 10 అడుగుల దూరంతోపాటు బోదెల మధ్య ట్రాక్టర్ తిరిగేందుకు వీలుగా 16 అడుగుల స్థలం వదిలేశారాయన. అయితే ఈ మొక క్కలను ట్రెల్లిస్‌మెథడ్, రింగ్‌సిస్టమ్‌అనే రెండు విధాలుగా నాటుకోవచ్చు. రింగ్‌సిస్టమ్‌లో ఎకరాకు 2వేల మొక క్కలు నాటవచ్చు. ఇందుకు సుమారు రూ.5లక్షల ఖరు ్చ వస్తుంది. ట్రెల్లీస్ మెథడ్‌లో అయితే ఎకరాకు 5,500 మొక క్కలు నాటుకోవచ్చు. ఈ పద్ధతిలో సాగు చేసేందుకు ఎకరాకు రూ.16లక్షల ఖర్చు వస్తుంది. ప్రస్తుతం డాక్టర్ శ్రీనివాసరావు ట్రెల్లీస్ మెథడ్‌లో ఈపంటను సాగు చేస్తున్నారు. ట్రెల్లీస్ మెథడ్‌లో రెండు పోల్స్ మధ్య ఇరువైపులా 16 మొక్కలను నాటుకోవచ్చు. పోల్ కు ఇరువైపులా జింక్ కోటెడ్‌రాడ్స్, 4 ఎంఎం వైర్, రెండు వరుసల చొప్పున ఉండటంతో మొక్క దీనిపై వేలాడుతుంది.

**మొక క్కలను ఇలా నాటాలి...**
డ్రాగన్ ఫ్రూట్ మొక క్కలను పూర్తి ఆర్గానిక్ విధానంలో నాటేందుకు పోల్స్ మధ్య అడుగు బోదె పోయాలి. వాటిలోవర్మీకంపోస్ట్, పశువుల ఎరువు, గొర్రెలు, కోళ్ల పెంట కలపాలి. వీటితోపాటు ట్రైకోడెరా ్మ, సుడోమోనాస్, అజోస్పోరిల్లం, పాస్ఫరస్, సల్ఫర్ బ్యాక్టిరియా కలిపి బోదెల్లో కప్పి ఆపై మొక్కలు నాటాలి. ఆ తర్వాత వాటిపై సాఫ్ పిచికారీ చేయాలి. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి బోదెను సరిచేస్తూ ఉండాలి. మొదటి మూడు నెలలవరకు ప్రతి మూడురోజులకుఒకసారిమందులనుస్ప్రే చేయాలి. మొక్క నాటిన 15రోజుల వరకు నిద్రావస్థలోనే ఉంటుంది.అనంతరం వేరు పోసుకుంటుంది. కాపు వచ్చేందుకు 8నెలలు, పూత నుంచి కాయ తెంపే దశవరకు 45 రోజులసమయం పడుతుంది. చీమల నివారణకు పాల్‌డార్ పౌడర్ చల్లడ ంతోపాటు, దోమల నివారణకు స్టిక్‌బ్యాగ్ ్స వాడాలి.

**నీటి పొదుపుకోసం డ్రిప్ విధానం...**
డ్రాగన్ ఫ్రూట్ సాగుకు నీటి అవసరం తక్కువే. డ్రిప్ పద్ధతిలో నీటిని పొదుపు చేయవచు ్చ. వేసవిలో ఉష్ణోగ్రతను తట్టుకునేందుకు స్ప్రింకర్ల ద్వారా 7.7 అడుగుల ఎత్తు నుండి నీటిని వెదజల్లాలి. డ్రిప్ ద్వారా ట్రైకోడెర్మా, సుడో మోనాస్, అజోస్పోరిల్లం, పాస్ఫరస్, సల్ఫర్ బ్యాక్టీరియా, జీవామృతం వారానికి ఒకసారి మొక్కలకు అందించాలి.

**దిగుబడి, మార్కెటింగ్...**
డ్రాగన్ ఫ్రూట్ సాగులో మంచి మెళకువలను పాటిస్తే ఎకరాకు 10 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. వీటిని స్థా నిక వ్యాపారులతోపాటు హైద్రాబాద్, ముంబై, పశ్చిమబెంగాల్ మార్కెట్లకు ఎగుమతి చేయవచ్చు. కిలోధర రూ.100లకు పైనే పలుకుతుంది. మొక్క నాటుకునేందుకు వీల య్యే కాయ కాసిన భాగాన్ని రైతులకు విక్రయించడం ద్వారా మరికొంత ఆదాయం వస్తుంది.

**అంతర పంటల సాగుకు అనుకూలమే...**
డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న స్థలంలో అంతర పంటలను పండించవచ్చు. టమాటా, వేరుశెనగ, పుచ్చ, దోస, ఆకు కూరలను సాగు చేసుకోవచ్చు. అయితే ప్రధాన సమస్యగా ఉండే కలుపును మాత్రం ఎప్పటికపుడు తొలగిస్తుఉండాలి.

**సలహాలు, సూచనలకు సంప్రదించండి...**
కొత్ ్తగా డ్రాగన్ ఫ్రూట్ సాగు చేయాలనుకునే వారికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు తానెప్పుడు సిద్ధమేనని డాక్ట ర్ శ్రీనివాసరావు చెపుతున్నారు. తనను 9618300450లో సంప్రదించవచ్చని చెప్పారు.




## భట్టివిక్రమార్క పాదయాత్రలో పాల్గొన్న ఎంపిటిసిలు



**నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:**
సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 80వ రోజైన ఆదివారం అచ్చంపేట నియోజకవర్గంలో కొనసాగుతుండగా
నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి-2 ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన దాదాపు ఏడు కిలోమీటర్లు భట్టివిక్రమార్కతో కల్సి పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర సందర్భంగా సిఎల్పీనేత మల్లు భట్టివిక్రమార్కకు మహిళలు, ప్రజలు పూలాభిషేకం చేస్తూ దారి పొడువునా మంగళహారతులతో స్వాగతం పలికారు. ప్రజల కష్టాలను సిఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క తెలుసుకుంటూ పాయాత్రతో ముందుకు సాగుతున్నారని కాంగ్రేస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ నాయకులు రేగూరి హనుమంతరావు, వేణు పాల్గొన్నారు.

## కేవిఎల్ ఆశయాల సాధన కోసం పోరాడాలి



**నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:**
అమరజీవి కేవిఎల్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపలి ్ల నందు సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో అమరజీవి కేవిఎల్ 39వ వర్ధంతిసభను నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి కేవిఎల్ చిత్రపటంకు సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య, మండల నాయకులు పగిడికత్తుల వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా నేలకొండపలి ్ల, ముదిగొండ సంయుక్త మండల కమిటి కార్యదర్శి చిర్రా బిక్షం, నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, పగిడికత్తుల రామదాసు, సాలయ్య, గూడెల్లి వెంకన్న, భారతమ్మ, ఆనంద్, ప్రవీణ్, రాము, సత్తి, శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ విజయోత్సవ సభకు తరలిరండి

**కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :** కామేపల్లి మండల వ్యాప్తంగా ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో కొత్తలింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు సారథ్యంలో ఆదివారం కూడా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం 10గంటలకు ఇల్లందు పట్టణంలో లోని బొజ్జయిగూడెం ఎస్ఎఫ్ ఫంక్షన్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్న విద్యుత్ విజయోత్సవ సభలో రైతులు,రైతుబంధు కోఆర్డినేటర్లు, ప్రజాప్రతినిధులు,అధికారులు,వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో మండల రైతుబంధు కో ఆర్డినేటర్ అంతోటి అచ్చయ్య,స్థానిక లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్,జెఎల్ఎం నాగేశ్వరావు,రైతు నేస్తం అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్,రైతులు, వినియోగదారులు, ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ విజయవంతం

**- పాల్గొన్న విప్ రేగా, ఎమ్మెల్యే వనమా, కలెక్టర్, ఎస్పీలు**

**- 350 వాహనాలతో ర్యాలీ**



**కొత్తగూడెం క్రైం, జూన్ 4 – ప్రభాతవార్త:**

జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ విజయవంతం అయింది. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ ర్యాలీకి కలెక్టర్ అనుదీప్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, ప్రముఖులు పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్కు నుంచి మొదలైన ర్యాలీ పాల్వంచ పట్టణంలో ప్రవేశించి మరలా జిల్లా కలెక్టర్ కార్యాలయం మీదుగా ఇల్లెందు క్రాస్‌రోడ్, లక్ష్మీదేవిపల్లి, గణేష్ టెంపుల్, రైల్వే స్టేషన్, పోస్టాఫీస్ సెంటర్ మీదుగా సింగరేని హెడ్డాఫీస్, విద్యానగర్ కాలనీ నుంచి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ వద్ద ముగిసింది. పోలీసు వాహనాలతో జరిగిన ఈ భారీ ర్యాలీకి కొత్తగూడెం, పాల్వంచ పట్టణ ప్రరజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. సుమారు 350 వాహనాలతో ఈ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంంలో విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ... జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్‌శాఖ సమర్ధవంతంగా కృషి చేస్తుందని, ఇప్పటి వరకు జిల్లాలో జరిగిన అన్ని కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు ప్రణాళికలతో ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం బాధ్యతగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ రానయలీలో పాలొనగనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అవతరణ దశాబ్ది ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఇంత ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్‌లు మాట్లాడుతూ... జిల్లా సరిహద్దులు దేశంలోనే అత్యంత మావోయిస్టు ప్రభావిత రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంతో ఉన్నప్పటికీ జిల్లా పోలీసులు ప్రతీ క్షణం అప్రమత్తతో విధులు నిర్వర్తించడం వల్ల మావోయిస్టులు మన జిల్లాలోకి, మన రాష్ట్రంలోకి రావడానికి సాహసం చేయట్లేదన్నారు. గత దశాబ్ద కాలంలో మన జిల్లా పోలీసులు సుమారు 767 మంది మావోయిస్టులను అరెస్టు చేయడం జరిగిందని, అదే విధంగా 203 మంది మావోయిస్టు సానుభూతిపరులు పోలీసు వారి కృషి ఫలితంగా జన జీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. మన జిల్లా పోలీసులు మారుమూల గ్రామాలు అయిన మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సుమారు 75 మెడికల్ క్యాంపులు నిర్వహించి 60 మంది మారుమూల గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించి సుమారు 75 లక్షల విలువైన మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. వారిలో మనో ధైర్యాన్ని నింపి, ప్రజల్లో మన్ననలు పొందుతున్నామని, కొన్ని చోట్ల జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో రోడ్లు వేయించడం జరిగిందని, మారుమూల గిరిజన గ్రామాల్లో శుద్ధమైన మంచినీటి కోసం 2400 వాటర్ ఫిల్టర్లు, పిల్లల చదువుల కోసం 2500 సోలార్ స్టడీ లైట్స్, క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు, 128 టీవీలు, డిష్‌లు, 6500 దోమల తెరలు, 650 బ్లాంకెట్స్, బోర్లు, వారికి కావాల్సిన అన్ని రకాల నిత్యావసర సదుపాయాలు, గ్రామాల్లో పై అధికారుల ఉత్తర్వుల మేరకు యువతకు అన్ని రంగాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనకు సరైన అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించామన్నారు. పోలీసులు అనునిత్యం ప్రజల కోసం అవిశ్రాంతిగా శ్రమిస్తూ నేరాలను అరికడుతూ వారికి రక్షణ కల్పిస్తున్నామని, మన సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సౌలభ్యం కోసం ప్రజలకు ప్రభుత్వం చేరువలో ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఉన్న 10 జిల్లాలను 33 జిల్లాలుగా విభజించడం జరిగిందని, అదే విధంగా నాలుగు నూతన పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నప్పుడు పాలేరు నుంచి పేరూరు వరకు సుమారు 300 కిలో మీటర్లు దూరం ఉండేదని, దీనివల్ల ఈ ప్రాంతం ప్రజలు జిల్లా కేంద్రం ఖమ్మంకు వెళ్లాలంటే ఒక రోజంతా వెళ్లడానికి పట్టేదని, కొతనత జిల్లాలు చేయడం వల్ల ప్రజలకు దూరాభారం తగ్గి పోలీసు, ఇతర శాఖల సేవలు ప్రజలకు మరింత చేరువ అయ్యాయన్నారు. అదే విధంగా పోలీసు సిబ్బంది పనితీరుపూఐ పర్యవేక్షణ మెరుగుపడిందని, ఫ్రెండ్లీ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ విధానం ద్వారా మన జిల్లా పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ సేవలను అందిస్తున్నామన్నారు. అత్యవసరమైన సమయాల్లో డయల్ 100 ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. షీటీమ్స్ అర్ధరాత్రి కూడా మహిళలు నిర్భయంగా బయట సంచరించగలిగినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అని గాంధీజి చెప్పిన మాటలను సీఎం కేసీఆర్ పలు సందర్భాల్లో ప్రస్తావించేవారని అన్నారు. మహిళలు స్వేచ్ఛగా, నిర్భయంగా పోలీస్ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు చేసేందుకు జిల్లాలో ప్రతీ పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందితో కూడిన హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయగలిగామని చెప్పారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో జిల్లా జడ్జి వసంత్ పాటిల్, జిల్లా ఫారెస్టు అధికారి రంజిత్ నాయక్, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా భరోసా సెంటర్

**-పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



న్యాయం కోసం వచ్చిన బాధిత మహిళలకు అండగా నిలిచి, వారిలో మనో ధైర్యాన్ని నింపడానికి భరోసా సెంటర్ సాయపడుతోందని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 2023 సందర్భంగా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలో నడుస్తున్న భరోసా సెంటర్, షీటీం వారు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హింసకు గురైన బాలికలు, మహిళలకు రక్షణ కల్పించేందుకు షీ టీం, భరోసా పనిచేస్తున్నాయని, వీటి ద్వారా మహిళలకు సత్వర న్యాయం జరుగుతుందని, ఆపదలో ఉన్నారని సమాచారం అందగానే వెంటనే స్పందించి అందుబాటులో ఉంటూ వారికి రక్షణ కల్పిస్తారని చెప్పారు. భరోసా సెంటర్ నుండి ముగ్గురు బాధిత బాలికలు, మహిళకు భరోసా సహాయ నిధి నుండి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్, ఏసిపి ఎస్‌బి ప్రసన్న కుమార్, ట్రాఫిక్ సీఐ అంజలి, ట్రాఫిక్ సిఐ నవీన్, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ పరిధిలోని అంగన్వాడీలు, డిఆర్‌డిఓ పరిధిలోని ఐకేపిలు, మహిళ ప్రాంగణం నుండి ట్రైనింగ్‌లో ఉన్న బాలికలు, సఖి సిబ్బంది, షీ టీం, ఏహెచ్‌టియు, సైబర్ క్రైమ్, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## ఒడిషా రైలు దుర్ఘటనపై మోడీ సర్కార్ బాధ్యత తీసుకోవాలి

**-రైలు ప్రమాదానికి మోడీదే నైతిక బాధ్యత**

**-తమ్మినేని, పోతినేని**

**ఖమ్మం, ప్రభాతవార్త**

రాజద్రోహం చట్ట రూపంలోకి తీసుకురావాలని, దాన్ని మరిన్ని కోరలు పెట్టి దండనీయం నేరంగా కఠిన శిక్షలు అమలు చేయాలని లా కమీషన్ చేసిన సిఫారుసులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్రంగా వ్యతిరేకంచారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో సీపొఎం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటం, ప్రభుత్వ ఆలోచనలతో విభేదించడాన్ని రాజద్రోహంగా పరిగణించడమనే సాంప్రదాయం మధ్య యుగాలు నాటి క్రూరమైన అణచివేతకు చిహ్నమని తమ్మినేని విమర్శించారు. 22వ, లా కమిషనర్ సిఫారుసు చేసిన సెడిషన్ చట్టాన్ని దండకారణ్యమైన జాబితాలో లేకుండా చూడాలని, పూర్తిగా చట్టాన్ని రద్దు చేయాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఐపిసిలోని 124ఎ సెక్షన్ రద్దు చేస్తూ గత ఏడాది ఇచ్చిన ఉత్తర్వులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. లా కమీషన్ చేసిన ఈ సిఫార్సులను సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు పూర్తిగా భిన్నమైనవిగా విమర్శించారు. భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించుకున్న తర్వాత స్వతంత్ర రాజ్యాంగం రూపొందించుకున్న తర్వాత ఏ విధంగా ఈ చట్టాన్ని అమలు చేయడానికి లా కమీషన్ సిఫారసు చేసిందని విమర్శించారు. భారత రాజ్యాంగంలో ఉన్న 19వ అధికరణ ప్రకారం దేశ ప్రజలకు సంక్రమించిన వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛ హక్కులకు ఉన్న హామీలను ఈ విధమైన సిఫార్సులు హరించి వేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు కూడా ఈ 124 ఎ నిబంధనను తీవ్రంగా వ్యతిరేకించిందని, ఈ నేపథ్యంలో పూర్తిగా రాజద్రోహ చట్టాన్ని రద్దు చేయాలని తమ్మినేని పునరుద్ఘాటించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సుదర్శన్‌రావు మాట్లాడుతూ ఒడిషా రాష్ట్రంలోని బాలాసోర్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదానికి ప్రధాని మోడీ నైతిక బాధ్యత వహించాలని, రైల్వే శ్రాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజీనామా చేఆయలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ పెరిగితే ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటాయని, ప్రైవేట్ వ్యక్తులు ఆర్థిక విషయాలతో ముడిపెట్టి ఉద్యోగుల సంఖ్యను క్రమేపీ తగ్గించడంతో పని ఒత్తిడి పెరిగి విశ్రాంతి తగ్గుతుందని, దాంతో పాటు నిరంతరం పర్యవేక్షణ కరువౌతుందని తెలిపారు.. మృతి చెందిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బండి రమేషన, చింతలచెర్వు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
కొణిజర్ల, ఇల్లందు టౌన్
కూసుమంచి, ఏన్కూర్
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364